నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దిన పత్రిక
RNI - TELTEL/2023/87644
సంచిక : 332 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | 13-03-2026 పేజీలు-8 | వెల: రూ. 5.00

### నీలగిరి నిత్యపద్యం

ఆటవెలది (కాకి పై పద్యం)
కాక కాక యనుచు కేకపెట్టి పిలుచు
చుట్టునున్నవారి చుట్టమోలె
కసిరికొట్టు జనులు కనికరమును లేక
వదరుబోతువనుచు వాయసమును

మీ
విజయప్రసాద్
కవి, తెలుగు బోధకులు

విలేకరులు కావలెను

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్): & చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.

# యుద్ధం విరమించే ఆలోచనలో ఉన్నాం



## ఇరాన్ చమురు అమ్మకాలపై ఆంక్షలు ఎత్తివేత

- ఇరాన్‌పై యుద్ధంలో తుది దశకు చేరుకున్నాం
- సైనిక చర్యలను తగ్గించే విషయం పరిశీలిస్తున్నాం
ట్రూత్ సోషల్ మీడియాలో ట్రంప్ పోస్ట్

వాషింగ్టన్,
యుద్ధంపై ప్రపంచవ్యాప్తంగా వ్యతిరేకత మొదలయ్యింది. ఆయిల్ , గ్యాస్ నిల్వలు తగ్గడం, రవాణ్మా ఆగిపోవడంతో ప్రపంచ దేశాల ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ క్రమంలో యుద్ధం ఆగాలని అంతా కోరుకుంటున్నారు. పశ్చిమాసియాలో కొనసాగుతోన్న యుద్ధ జ్వాలలపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. -మిగతా 2 లో





## దాడులతో దద్దరిల్లుతో పశ్చిమాసియా

- ఇరాన్ అణు కేంద్రంపై వైమానిక దాడులు
- నష్టం లేదని తెలిపిన ఇరాన్
- అంతర్జాతీయ ఉల్లంఘనేనని ఆరోపణ

టెహ్రాన్
దాడులు, ప్రతిదాడులతో పశ్చిమాసియా దద్దరిల్లుతోంది. తాజాగా ఇరాన్‌లోని నతాంజ్ అణు శుద్ధి కేంద్రంపై అమెరికా, ఇజ్రాయెల్ మరోసారి దాడులకు పాల్పడినట్టు స్థానిక మీడియా సంస్థ తస్నిమ్ తెలిపింది. యుద్ధం ప్రారంభమైన తర్వాత నతాంజ్ అణు క్షేత్రంపై దాడులు చేయడం ఇది రెండోసారి. నతాంజ్ అణు క్షేత్రంపై అమెరికా, ఇజ్రాయెల్ వైమానిక దాడులకు పాల్పడ్డాయని, అయితే రేడియోధార్మిక పదార్థాల లీకేజీ జరగలేదని, పరిసర ప్రాంతాల ప్రజలకు ఎలాంటి సమస్యా లేదని తెలిపింది నతాంజ్ క్షేత్రంపై ఇజ్రాయెల్, అమెరికా దాడులను ఇరాన్ తీవ్రంగా ఖండించింది. అమెరికా, ఇజ్రాయెల్ అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం, ఇతర అణు భద్రత నిబంధనలు, అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించాయని పేర్కొంది. నేరపూరిత చర్యల్లో భాగంగానే నతాంజ్ అణు కేంద్రంపై ఇజ్రాయెల్, అమెరికా దాడులు చేశాయని ఆగ్రహం వ్యక్తం చేసింది. యుద్ధం ప్రారంభమైన మొదటి -మిగతా 2 లో



# ఆయిల్ పామ్ రిఫైనరీ

సిద్ది పేటలో ఏర్పాటుకు రెడీ

## ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి నేడు సిఎం రేవంత్ ప్రారంభం

- భారీగా ఏర్పాట్లు చేసిన వ్యవసాయాధికారులు
- రైతుబంధు నిధులను కూడా విడుదల చేయనున్న సిఎం
- సిఎం రాకతో నర్మెట్టలో భారీగా బందోబస్తు..ఏర్పాట్లు

సిద్ధిపేట
: సిద్ధిపేట జిల్లాలోని నర్మెట్ట వద్ద నిర్మించిన ఆధునిక ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ ప్రారంభం తెలంగాణ వ్యవసాయ రంగంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలవబోతోంది. సుమారు రూ.300 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ఫ్యాక్టరీ రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగుకు కొత్త ఊపును ఇవ్వనుంది. మార్చి 22న ఆదివారం -మిగతా 2 లో

## జీవన్‌రెడ్డితో మంత్రులు చర్చలు

- పార్టీ మారే ఆలోచన విరమించుకోవాలని వినతి
- పార్టీలో అవమానం జరుగుతుంటే ఎలా అని జీవన్ నిలదీత
- భవిష్యత్ కార్యాచరణను నేడు చెబుతానన్న జీవన్ రెడ్డి



జగిత్యాల,
పార్టీ మారతానన్న కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్‌రెడ్డిని బుజ్జగించే ప్రయత్నాలు మొదలయ్యాయి. ఆయనతో మంత్రులు శ్రీధర్ బాబు, లక్ష్మణ్, ఎమ్మెల్యే సత్యం భేటీ అయ్యారు. గంటకుపైగా సమావేశమయ్యారు. పార్టీలో గౌరవం దక్కడం లేదని ఈ సందర్భంగా మంత్రుల ముందు జీవన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అయితే సమస్య ఉంటే అధిష్టానంతో మాట్లాడుదామని, పార్టీ మారే ఆలోచన మంచిది కాదని సూచించారు. దీనికి జీవన్ రెడ్డి పెద్దగా స్పందించలేదు. ఈ భేటీ అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు మీడియాతో మాట్లాడారు. జీవన్‌రెడ్డి 4 దశాబ్దాలుగా పార్టీలో ఉన్నారని అన్నారు. ఆయనతో అనేక అంశాలు చర్చించినట్లు తెలిపారు. ఆయన ఆవేదనను పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ఈ భేటీ అనంతరం జీవన్‌రెడ్డి మాట్లాడారు. -మిగతా 2 లో



## యుద్ధరీతులు మారుతున్నాయి

- యువత దేశ రక్షణకు నడుం బిగించాలి
- సైన్యం, పౌరులు బలంగా ఉన్నప్పడే దేశం ముందడుగు వేస్తుంది
- ప్రతి పౌరుడు అన్ని వేళలా దేశ రక్షణ కోసం సన్నద్ధమై ఉండాలి
- కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ,
నేటి రోజుల్లో యుద్ధం అంటే కేవలం సరిహద్దుల్లో జరిగే ఘర్షణ మాత్రమే కాదని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు.ఆధునిక యుద్ధ పరిస్థితులకు అనుగుణంగా దేశంలో ఆయుధ సంపత్తిని అభివృద్ధి చేస్తున్నట్లు కేంద్ర మంత్రి పేర్కొన్నారు. అందులో భాగంగానే సాయుధ దళాలకు అధునాతన, స్వదేశీ ఆయుధాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దేశ రక్షణలో యువత కూడా తమ వంతు పాత్ర పోషించాలని రాజ్‌నాథ్ సింగ్ పిలుపునిచ్చారు. ఎటువంటి సమస్యనైనా ఎదుర్కోగలిగేలా క్రమశిక్షణ, మానసిక దృఢత్వం పెంపొందించుకోవాలన్నారు. ప్రస్తుతం యుద్ధం సరిహద్దులను దాటిందని.. ఆర్థిక, డిజిటల్, ఇంధన, ఆహార భద్రతలు కూడా జాతీయ భద్రతలో భాగమయ్యాయని అన్నారు. -మిగతా 2 లో

## అతిపెద్ద చౌరబాటుదారుడు మోదీయే



- బీజేపీని రాష్ట్రంలోకి రాకుండా చూస్తాం.
- బీజేపీ నుంచి దేశాన్ని, బెంగాల్‌ను కాపాడటమే టీఎంసీ ప్రాథమిక కర్తవ్యం.
- సర్ ద్వారా ప్రజల ఓటు హక్కుల్ని కాలరాసింది బీజేపీ
- బీజేపీ అంటే గూండాలు, దొంగల పార్టీ.
- బెంగాల్‌లోని అన్ని కులాలు, వర్గాల ప్రజలకు అండగా ఉంటా'
- ఈద్ ర్యాలీలో మమత బెనర్జీ వ్యాఖ్యలు

కోల్‌కతా,
దేశంలో అతిపెద్ద చౌరబాటుదారుడు ప్రధాని మోదీయే అని విమర్శించారు పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ. బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని రెడ్ రోడ్‌లో శనివారం జరిగిన ఈద్ ర్యాలీలో మమత పాల్గొన్నారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో మోదీపై, బీజేపీపై విమర్శలు గుప్పించారు. 'దేశంలో అతిపెద్ద చౌరబాటుదారుడు మోదీ. బెంగాల్‌ను ఎవరు లక్ష్యంగా -మిగతా 2 లో

## ఆర్థిక వ్యవస్థపై యుద్ధ ప్రభావం

- డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ పతనం
- రాబోయే ద్రవ్యోల్బణ సునామీకి సంకేతాలు: రాహుల్

న్యూఢిల్లీ,
పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో దేశీయ ఆర్థిక వ్యవస్థపై దాని ప్రభావం తీవ్రంగా ఉంటుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హెచ్చరించారు. రూపాయి విలువ పతనం, ఇంధనం ధరలు పెరగడం రాబోయే ద్రవ్యోల్బణ సునామికి సంకేతాలని అన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆయన ఒక పోస్ట్ పెట్టారు. 'డాలర్‌తో పోల్చిస్తే రూపాయి విలువ ఆల్ టైమ్ కనిష్టానికి పడిపోయింది. త్వరలోనే అది 100 మార్క్‌ను తాకవచ్చు. పారిశ్రామిక ఇంధనం ధరల్లో స్వల్ప పెరుగుదల చోటుచేసుకుంది. ఇవి కేవలం గణాంకాలు కావు. ద్రవ్యోల్బణం పెరగబోతోందనడానికి సంకేతాలు' అని రాహుల్ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. కరెన్సీ పతనం, ధరలు పెరుగుదల ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతాయని అన్నారు. -మిగతా 2 లో



## ఆరు గ్యారెంటీల్లో అర గ్యారెంటీ కూడా అమలు లేదు



- వాటికి చట్టబద్ధత కల్పించాలని ప్రైవేట్ బిల్లు పెడతాం
- మీడియా సమావేశంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్,
ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కోసం అసెంబ్లీలో ప్రైవేట్ మెంబర్ బిల్లు పెడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు వెల్లడించారు. ఈ విషయంలో అసెంబ్లీ స్పీకర్, శాసనమండలి చైర్మన్‌ను కలుస్తామని తెలిపారు. ఆరు గ్యారెంటీల్లో అర గ్యారెంటీ కూడా అమలు కాలేదన్నారు. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. -మిగతా 2 లో

## రాష్ట్రాలకు 20 శాతం అదనపు ఎల్పీజీ..

- కేటాయింపులకు కేంద్రం ఆమోదం

న్యూఢిల్లీ,
కమర్షియల్ గ్యాస్ కొరతను అధిగమించడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కమర్షియల్ లిక్విడ్ పెట్రోలియం గ్యాస్ లో అదనంగా 20 శాతం కేటాయించేందుకు ఆమోదం తెలిపింది. తాజా చర్యతో సంక్షోభ కాలానికి ముందున్న ఎల్పీజీ కేటాయింపుల్లో ఇప్పటి కేటాయింపులు 50 శాతానికి చేరినట్లయ్యిందని కేంద్రం పేర్కొన్నది. అయితే వీటిలో హోటళ్లు, రెస్టారెంట్లు, దాబాలు, పారిశ్రామిక క్యాంటీన్లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, కమ్యూనిటీ కిచెన్‌లు, సబ్సిడీల్లో ఆహారం అందించే కేంద్రాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించింది.చమురు కంపెనీల వద్ద రిజిస్టరైన వాణిజ్య సంస్థలతోపాటు పైప్డ్ -మిగతా 2 లో




# శ్రమ ఫలితం మాది, శిలాఫలకాలు మీవా?

## నర్మెట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ మా శ్రమ ఫలితం

- కాళేశ్వరంతో వ్యవసాయాన్ని పండగ చేశాం
- సెంట్రల్ డ్రగ్ స్టోర్, జిల్లా జైలు, ఆయుష్ ఆస్పత్రి మేం నిర్మించాం
- ఒక్కటంటే ఒక్క పనిచేయని రేవంత్
- ప్రాంభోత్సవాలకు రావడం..రిబ్బన్ కట్ చేయడం మీ వంతా
- మీడియా సమావేశంలో మండిపడ్డ ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్ధిపేట
సిద్ధిపేట నియోజకవర్గానికి చేసిన ద్రోహం, నిధుల రద్దుపై ముఖ్యమంత్రి వివరణ ఇవ్వాలని స్తానిక ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. రేవంత్ ప్రారంభించబోయే అభివృద్ధి పనుల్లో ఏ ఒక్కటీ కాంగ్రెస్ ఇచ్చిందని లేదని.. అవన్నీ బీఆర్ఎస్ హయాంలో నిర్మించుకున్నవే అని తెలిపారు. శ్రమ ఫలితం మాది, శిలాఫలకాలు మీవా? అంటూ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు ఘాటు విమర్శలు చేశారు. -మిగతా 2 లో



## దాడులతో దద్దరిల్లుతో పశ్చిమాసియా

మొదటి తరువాయి

వారంలోనే నతాంజ్ అణు కేంద్రంపై అమెరికా, ఇజ్రాయెల్ దాడులకు దిగిన సంగతి తెలిసిందే .తాము జరిపిన దాడుల్లో ఇరాన్‌కు భారీ నష్టం వాటిల్లిందని, ఇక ఆ దేశానికి యురేనియం శుద్ధి, బాలిస్టిక్ క్షిపణుల తయారీ సామర్థ్యం లేదని ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహు ప్రకటించారు. నెతన్యాహు ప్రకటించిన కొద్ది గంటల్లోనే నతాంజ్ అణు కేంద్రంపై దాడులు జరగడం గమనార్హం. నతాంజ్ అణు కేంద్రం టెహ్రాన్‌కు దాదాపు 220 కిలోమీటర్ల దూరంలో ఉంది.

## యుద్ధరీతులు మారుతున్నాయి

మొదటి తరువాయి

వాటి ద్వారా ఒక దేశం మరో దేశాన్ని బలహీనపరిచే ప్రమాదం ఉందన్నారు. కాబట్టి ప్రతి పౌరుడు అన్ని వేళలా దేశ రక్షణ కోసం సన్నద్ధమై ఉండాలని పిలుపునిచ్చారు. ఉత్తరాఖండ్‌లోని సైనిక పాఠశాల ఆవిర్భావ దినోత్సవంలో వర్చువల్‌గా పాల్గొన్న రాజ్‌నాథ్ మాట్లాడుతూ..ఈ వ్యాఖ్యలు చేశారు. సైన్యం, పౌరులు బలంగా ఉన్నప్పుడే దేశం ముందడుగు వేస్తుందన్నారు. దేశ రక్షణలో యువత భాగస్వామ్యాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి వెల్లడించారు. నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్‌సీసీ)లో ప్రవేశాల సామర్థ్యాన్ని పెంచాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. గతంలో 17 లక్షలుగా ఉన్న నియామకాలను 20 లక్షలకు పెంచుతున్నట్లు తెలిపారు. అంతే కాకుండా ప్రజా-ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) నమూనాలో దేశవ్యాప్తంగా 100 కొత్త సైనిక పాఠశాలలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. సైనిక పాఠశాలల్లో బాలికలు ఎక్కువ సంఖ్యలో చేరుతుండడాన్ని చరిత్రాత్మకమైన ముందడుగు అని అభివర్ణించారు. ఈ నిర్ణయం దేశ 'నారీ శక్తి'ని మరింత బలోపేతం చేస్తోందన్నారు. బాలికా క్యాడెట్లు తమ సామర్థ్యాలను నిరంతరం నిరూపించుకుంటున్నారని, వివిధ రంగాలలో భవిష్యత్ నాయకులుగా ఎదుగుతారని ఆకాంక్షించారు.

## జీవన్‌రెడ్డితో మంత్రులు చర్చలు

మొదటి తరువాయి

తన నిర్ణయంలో ఎలాంటి మార్పు లేదన్నారు. పూర్తి వివరాలు రేపు వెల్లడిస్తానని చెప్పారు. కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీపై అసంతృప్తితో ఉన్న మాజీ మంత్రి, సీనియర్ నాయకులు జీవన్‌రెడ్డి పార్టీ మారుతారన్న ప్రచారంతో ఇద్దరు మంత్రులను కాంగ్రెస్ రంగంలోకి దింపింది. పార్టీ వీడకుండా ఉండేందుకు ఆయనతో మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ సంప్రదింపులు మొదలుపెట్టారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ.. అసలు కాంగ్రెస్ నాయకులకు అన్యాయం చేయడంపై జీవన్ రెడ్డి కొంతకాలంగా బహిరంగంగానే అసమ్మతి తెలుపు తున్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని కూడా ఆయన అధిష్ఠానాన్ని కోరారు. కానీ హైకమాండ్ పట్టించుకోకపోవడంతో పార్టీని వీడేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలోనే హైదరాబాద్‌లో సమావేశానికి రావాలని రాష్ట్ర ఏఐసీసీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఆహ్వానించారు. కానీ మీనాక్షి నటరాజన్‌తో జరగాల్సిన మీటింగ్‌కు జీవన్ రెడ్డి గైర్హాజరయ్యారు. ఈ క్రమంలోనే జీవన్ రెడ్డి ఇంటికి ఉదయం మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి వెళ్లారు. జీవన్ రెడ్డితో అల్పాహారం చేస్తూ ముచ్చటిస్తున్నారు. కాగా, రాజీవ్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా ఇవాళ కాంగ్రెస్ పార్టీ లేదని జీవన్ రెడ్డి అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ సమయంలో మీడియాను లోపలికి అనుమతించకుండా రహస్యంగా చర్చించారు. ఈ నెల 25వ తేదీన కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి రాజీనామా చేస్తున్నారని సమాచారం.

## అతిపెద్ద చొరబాటుదారుడు మోదీయే

మొదటి తరువాయి

చేసుకుంటారో వారు నరకానికి వెళ్తారు. బీజేపీని రాష్ట్రంలోకి రాకుండా చూస్తాం. మోదీ నుంచి, బీజేపీ నుంచి దేశాన్ని, బెంగాల్‌ను కాపాడటమే టీఎంసీ ప్రాథమిక కర్తవ్యం. బెంగాల్ మత సామరస్యాన్ని కాపాడుతాం. సర్ ద్వారా ప్రజల ఓటు హక్కుల్ని కాలరాసింది బీజేపీ. సర్‌కు వ్యతిరేకంగా పోరాడుతూనే ఉంటాం. బీజేపీ అంటే గూండాలు, దొంగల పార్టీ. మీ ఓటు హక్కును మోదీ తీసుకోకుండా చూస్తా. ప్రజాస్వామ్యాన్ని, ప్రతి పౌరుడి హక్కుల్ని కాపాడేందుకు పోరాడుదాం. కొందరు ప్రజల ఓట్లు సర్ పేరుతో తీసేశారు. నేను దీనికోసం కోల్‌కతా నుంచి ఢిల్లీ వరకు, హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు దాకా వెళ్లా. ప్రజల హక్కులకు రక్షణ దొరుకుతుందనుకుంటున్నా. బెంగాల్‌లోని అన్ని కులాలు, వర్గాల ప్రజలకు అండగా ఉంటా' అని మమత వ్యాఖ్యానించారు. అయితే, మమత వ్యాఖ్యలపై బెంగాల్ బీజేపీ నేతలు మండిపడ్డారు. ఎన్నికల్లో ఓడిపోతామనే నిరాశ, భయంతో మమత ఇలా ప్రధానిపై విమర్శలు చేస్తున్నారని బీజేపీ నేత శిశిర్ బజోరియా అన్నారు. మమత ఉపయోగించిన భాష సరికాదన్నారు. ప్రధాని మోదీని చొరబాటుదారుడు అని ఎవరు అన్నా వారికి రాజ్యాంగబద్ధమైన పదవిలో కొనసాగే అర్హత లేదని విమర్శించారు. ఇక, బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీలలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మే 4న ఫలితాలు వెలువడుతాయి.

## ఆర్థిక వ్యవస్థపై యుద్ధ ప్రభావం

మొదటి తరువాయి

ఇది సాధారణ పరిస్థితి అని ప్రభుత్వం [illegible] వాస్తవం అందుకు భిన్నంగా ఉందని, సామాన్యుడి జేబుకు చిల్లుపడుతుందని అన్నారు. సామాన్యుడిపై నాలుగు రకాలుగా ద్రవ్యోల్బణం ప్రభావం పడుతుందని రాహుల్ పేర్కొన్నారు. వస్తువుల ఉత్పత్తి, రవాణా ఖర్చులు పెరుగుతాయని, చిన్న, మధ్యతరహా పరిశ్రమలపై (ఎంఎస్ఎంఈ) తీవ్ర ప్రభావం పడి అవి కుదేలవు తాయని, ప్రతి వస్తువు ధర పెరిగిపోతుందని, విదేశీ పెట్టుబడులు దేశం నుంచి వేగంగా తరిలిపోతాయని, ఇందువల్ల స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒత్తిడికి లోనవుతాయని చెప్పారు. త్వరలో నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో ఎన్నికలు జరుగనున్నాయని, అవి పూర్తి కాగానే పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ ధరలను ప్రభుత్వం భారీగా పెంచుతుందని రాహుల్ జోస్యం చెప్పారు. కేంద్రంపై నేరుగా విరుచుపడుతూ... ఆర్థిక సవాళ్లను సమర్ధవంతంగా ఎదుర్కొనే స్పష్టమైన ప్రణాళిక ఏదీ కేంద్రం వద్ద లేదని అన్నారు. 'మోదీ ప్రభుత్వానికి దిశానిర్దేశర కానీ వ్యూహం కానీ లేవు. వారి వద్ద ఒట్టి మాటలే ఉన్నాయి. ప్రభుత్వం ఏమి చెబుతుందనేది కాదు..సామాన్యుడి పళ్ళెంలో ఏమి మిగిలిందనేదే అసలు ప్రశ్న' అని రాహుల్ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు.

## రాష్ట్రాలకు 20 శాతం అదనపు ఎల్పీజీ..

మొదటి తరువాయి



నేచురల్ గ్యాస్ కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వాటికే ఈ అదనపు కేటాయింపు వర్తిస్తుందని కేంద్రం పేర్కొంది. మార్చి 23 నుంచి ఈ అదనపు కేటాయింపులు సరఫరా చేస్తామని తెలిపింది. దీంతోపాటు వలస కూలీలకు ఐదు కిలోల గ్యాస్ సిలిండర్లు అందజేయాలని సూచించింది. సిలిండర్లు పక్కదారి పట్టకుండా కట్టుదిట్టమైన నిఘా పెట్టాలని ఆదేశించింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు పెట్రోలియంశాఖ కార్యదర్శి లేఖలు రాశారు.

## యుద్ధం విరమించే ఆలోచనలో ఉన్నాం

మొదటి తరువాయి



ఈక్రమంలో ఇరాన్‌తో యుద్ధం ముగించే విషయంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఇరాన్‌పై సైనిక చర్యను క్రమంగా తగ్గించే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అయితే, కాల్పుల విరమణకు మాత్రం తాను సిద్ధంగా లేనని పేర్కొనడం గమనార్హం. ఇరాన్‌పై సాధించిన సైనిక విజయాలను వివరిస్తూ ట్రూత్ సోషల్ వేదికగా ట్రంప్ ఒక పోస్టు పెట్టారు. ఇరాన్‌పై మా లక్ష్యాలను చేరుకోవడానికి చాలా దగ్గరగా ఉన్నామన్నారు. మా సైనిక చర్యను ముగించే విషయంపై ఆలోచిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆ దేశ క్షిపణి సామర్థ్యాలను, వైమానిక, నావికా వ్యవస్థలను పూర్తిగా ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఆ దేశం మరోసారి అణ్వాయుధాలను తయారుచేయకుండా అమెరికా చూసుకుంటుందన్నారు. ఒకవేళ అలాంటి పరిస్థితి వస్తే.. తాము తగినవిధంగా స్పందిస్తామని హెచ్చరించారు. ఇక, అమెరికా దాని మిత్ర దేశాలకు భద్రత కల్పించిందని ట్రంప్ అన్నారు. 'ఇజ్రాయెల్, సౌదీ అరేబియా, ఖతార్, యూఏఈ, బహ్రెయిన్, కువైట్ సహా పశ్చిమాసియాలోని మిత్ర దేశాలకు అత్యున్నత స్థాయిలో రక్షణ కల్పిస్తున్నాం' అని రాసుకొచ్చారు. ఈ సందర్భంగా హర్మూజ్ జలసంధి గురించి కూడా ట్రంప్ కీలక ప్రకటన చేశారు. దీనిపై ఆధారపడిన దేశాలు నౌకల సురక్షిత ప్రయాణానికి బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. అమెరికా రక్షణ కల్పించదని స్పష్టం చేశారు. ఒకవేళ తమ సాయం కోరితే.. సహాయం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఇరాన్ ముప్పు తొలగిపోయిన తర్వాత ఆ అవసరం ఉండదన్నారు. ఇకపోతే యుద్ధం నేపథ్యంలో ఇంధన సరఫరాపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో ట్రంప్ యంత్రాంగం కీలక నిర్ణయం తీసుకుంది. సముద్రంలో నిలిచిపోయిన ఇరాన్ చమురుపై ఆంక్షలను ఎత్తివేస్తున్నట్లు ప్రకటించింది. ఆ దేశ చమురు అమ్మకాలకు 30 రోజుల మినహాయింపు జారీ చేసింది. అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్ ఈ విషయాన్ని ప్రకటించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు సరఫరాను పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ తాత్కాలిక చర్యతో 14 కోట్ల బ్యారెళ్ల ఇరాన్ చమురు ప్రపంచ మార్కెట్లలోకి వస్తుందన్నారు. ఇప్పటికే సముద్రంలో నిలిచిపోయిన ఇరాన్ చమురు విక్రయించ డానికి మాత్రమే ఈ అనుమతులు వర్తిస్తాయని స్పష్టంచేశారు. అమెరికా మినహాయింపులపై ఇరాన్ స్పందించింది. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లకు సరఫరా చేసేందుకు తమ వద్ద అదనపు ముడి చమురు లేదని టెహ్రాన్ తెలిపింది. ఈ మేరకు ఇరాన్ ఇంధన మంత్రిత్వశాఖ ప్రతినిధి ఎక్స్‌లో పోస్టు పెట్టారు. చమురు సరఫరాపై ఆందోళనలు తగ్గించేందుకే యూఎస్ ఇలాంటి ప్రకటన చేసిందన్నారు.

## ఆయిల్ పామ్ రిఫైనరీ

మొదటి తరువాయి

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఈ ఫ్యాక్టరీ ప్రారంభం కానుంది. అదే రోజు రాష్ట్ర రైతులకు రైతు భరోసా నిధుల విడుదల కూడా జరగనుంది. ఈ రెండు కార్యక్రమాలు ఒకే వేదికపై జరగడం తెలంగాణ రైతాంగానికి శుభసూచకంగా భావించాలి. ఈ సందర్భంగా నర్మెటలో భారీ ఏర్పాట్లు చేశారు. సిఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల, పొన్నం తదితరులు పాల్గొంటారు. పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. రైతులకు దీర్ఘకాలిక ఆదాయం కల్పించే పంటగా ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తోంది. ఈ నేపథ్యంలో నర్మెట్టలో అత్యాధునిక ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ యూనిట్ నిర్మించారు. సుమారు 62 ఎకరాల విస్తీర్ణంలో రూ.300 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ఫ్యాక్టరీ ఆధునిక సాంకేతికతతో రూపొందించారు. ప్రారంభంలో గంటకు 30 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో పనిచేసే ఈ మిల్లు భవిష్యత్తులో 120 మెట్రిక్ టన్నుల వరకు విస్తరించేలా రూపకల్పన చేశారు. ఈ ప్రాజెక్టు వేగంగా పూర్తికావడంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక పాత్ర పోషించారు. ఆయన తరచుగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పనుల పురోగతిని సమీక్షించారు. అదే విధంగా జంగా రాఘవరెడ్డి నాయకత్వంలో ఆయిల్ ఫెడ్ అధికారులు ఫ్యాక్టరీ నిర్మాణాన్ని రికార్డు సమయంలో పూర్తి చేశారు. ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం సందర్భంగా మార్చి 20 నుంచి 22 వరకు మూడు రోజులపాటు రైతు మేళా నిర్వహిస్తున్నారు. ఇందులో ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ప్రభుత్వ పథకాలు, ఆయిల్ పామ్ సాగులోని మెలకువలపై రైతులకు ప్రత్యక్ష అవగాహన కల్పిస్తున్నారు. రైతులకు తక్షణ ఆర్థిక సహాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులను విడుదల చేయాలని నిర్ణయించింది. మొదటి విడతగా నర్మెట్టలో జరిగే కార్యక్రమంలో 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.3,590 కోట్లు నేరుగా జమ చేయనున్నారు. అనంతరం మరో 20 రోజుల తర్వాత రూ.2,650 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. ఏప్రిల్ నెలాఖరులోగా మిగిలిన రైతులకు కూడా నిధులు అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మొత్తంగా రాష్ట్రంలో 1.50 కోట్ల ఎకరాలకు సంబంధించి సుమారు రూ.9,000 కోట్లు రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి. రైతులు వ్యవసాయరంగంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి .. ఆదాయం బాటలో నడవాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రైతు మహోత్సవ మేళా కార్యక్రమాన్ని సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెటలో నిర్వహిస్తోంది. ఈ మేళాలో వ్యవసాయం, ఉద్యానం, పట్టుపరిశ్రమ, మత్స్యశాఖ, మార్క్‌ఫెడ్, విత్తనాభివృద్ధి సంస్థ, చేనేత జౌళి శాఖలతోపాటు విజయడైరీ, సాగు యంత్రాలతో 150 స్టాళను ఏర్పాటు చేశారు. సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల, జనగామ, కరీంనగర్, హనుమకొండ, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, మెదక్, వరంగల్, కామారెడ్డి జిల్లాల నుంచి 50 వేల మందికి పైగా పాల్గొంటున్నట్టు జిల్లా వ్యవసాయ అధికారిణి స్వరూపరాణి తెలిపారు. సోలార్ సాంకేతిక పరిజ్ఞానంతో ఫోన్ యాప్ ద్వారా పొలానికి నీరు అందించే పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చింది. 'ఆటోపామ్' సంస్థ వారు ఫోన్‌ను వాడుతూ పంటకు నీరు అందించే సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చారు. బిందు సేద్యంలో పంటకు మందులను సైతం పంపవచ్చు. ఒకసారి ఏర్పాటు చేసుకుంటే పదేళ్ల పాటు వినియోగించుకోవచ్చని సంస్థ నిర్వాహకులు తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు ఆవిష్కరించిన సమీకృత వ్యవసాయ ప్రదర్శన ఇది. చిన్న, సన్నకారు రైతులకు ఎంతో లాభదాయకం. 2-3 ఎకరాలు భూమి ఉన్న రైతులు ఒకే పంట కాకుండా వరి, కందులు, మొక్కజొన్న, కూరగాయలు, ఆకుకూరలు, పశుగ్రాసం, కోళ్ల పెంపకం, పాడి పరిశ్రమ, చేపలు, గొర్రెలు, మేకల పెంపకం చేపట్టవచ్చు. రోజూ ఆదాయం పొందవచ్చని విద్యార్థిని శివాని తెలిపారు. సంప్రదాయ పంటలను సాగు చేసి నష్టాలు చవిచూసిన రైతులకు అధిక దిడుబడులు సాధించే దిశగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆవిష్కరించిన నూతన వంగడాలు ఇవి. వరి రకాలు తెలంగాణ సోనా, కె.యన్.ఎమ్ 1638, కంది డబ్ల్యూఆర్జీ 255, పెసర ఎం.జి.జి. 385, వేరుశనగ జేసీజీ 2141, ఆముదం పీసీఎస్ 262, తెలంగాణ జొన్న, పాలెం రాగి వంటి సంకర జాతి విత్తనాలను ప్రదర్శించారు.3

## శ్రమ ఫలితం మాది, శిలాఫలకాలు మీవా?

మొదటి తరువాయి

సీఎం రేవంత్ ఆదివారం సిద్దిపేట పర్యటన నేపథ్యంలో పలు ప్రశ్నలు సంధించారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని మేం అసెంబ్లీలో చేసిన ఒత్తిడితోనే కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చిందని హరీశ్ రావు తెలిపారు. మా పోరాటం ఫలితంగానే ఇవాళ రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్న, పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాలను హరీశ్ రావు ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు.సిద్దిపేట జిల్లా నర్మెట్టలో 365 ఎకరాల విస్తీర్ణంలో రూ.300 కోట్లతో నిర్మించిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. 'సీఎం రేవంత్ రెడ్డి రేపు ప్రారంభించే ఆయిల్ ఫ్యాక్టరీ 2021లోనే ప్రారంభించాం. ఈ ఆయిల్ ఫామ్‌కి ప్రాణాధారం కాళేశ్వరం ప్రాజెక్టు. కాళేశ్వరాన్ని కూలేశ్వరం అన్న రేవంత్ రెడ్డి తన వైఖరి మార్చుకోవాలి. కాళేశ్వరాన్ని అడ్డుకోవడానికి ఆయన అనేక ప్రయత్నాలు చేశారు. మొక్కవోని దీక్షతో పూర్తి చేసింది మేము. ఇప్పటికైనా కాళేశ్వరంపై చిల్లర మాటలు మానుకో అని హితవు చెప్పారు. ఆ ప్రాజెక్టు పూర్తి చేయడంలో అనేక విధాలుగా శ్రమ పడ్డాం. 20 కోట్ల లీటర్ల నీటి నిలువ సామర్థ్యం కలిగిన పాండ్ నిర్మించాం. మలేషియా టెక్నాలజీతో ఇండియాలోనే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించాం అన్నారు. బీఆర్‌ఎస్ కృషి ఫలితమే ఆయిల్ ఫ్యాక్టరీ. దాన్ని ఈరోజు రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారు. సెంట్రల్ డ్రగ్ స్టోర్, జిల్లా జైలు, ఆయుష్ ఆస్పత్రి, రెండు పీహెచ్సీలు నేను ఆరోగ్య శాఖ మంత్రిగా ఉండగా మంజూరు చేసి పూర్తి చేసినవి. వీటికి మీరు శిలాఫలకం వేసుకుని ప్రారంభిస్తున్నారు. ఇందులో మీరు చేసిందేమీ లేదు. మేము ఆలయాలు, విద్యాలయాలు, రిజర్వాయర్లు, జైళ్లు నిర్మించాం. రూ.78కోట్లతో 30 ఎకరాల్లో జిల్లా జైలు నిర్మించాం. కట్టించింది మేము, శిలాఫలకం మీరు వేసుకున్నారు. చేసుకో నాకేమీ ఈర్ష్య లేదు. కానీ శ్రమ ఎవరిది, శిలాఫలకం ఎవరిది?. కనపడిన ప్రతి దేవుడు మీద ఒట్టుపెట్టి రుణమాఫీ అన్నారు.. అది ఇప్పటికీ కాలేదు. సిద్దిపేట జిల్లాలో 22వేల మంది రైతులకు రూ.300కోట్ల రుణమాఫీ పెండింగ్‌లో ఉంది. ఒక నర్మేట్టలోనే 350మంది రైతులకు రుణమాఫీ కాలేదు. మా నియోజకవర్గంలో రుణమాఫీ అయ్యింది 48 శాతం, కానిది 52 శాతం. మూడు పంటలకు రైతు బంధు ఎగ్గొట్టారు. రేపు ఏ రైతు బంధు ఇస్తున్నారో రేవంత్ తెలపాలని డిమాండ్ చేశారు. పంటల బీమా రెండున్నర ఏళ్లుగా చేయలేదు. నష్టపోయిన రైతులకి ఒక్క రూపాయి పరిహారం ఇవ్వలేదు. వడగళ్ల బాధిత రైతులకు నిధులు విడుదల చేయాలి. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక ఏ ఒక్క పనీ సిద్దిపేటకు ఇవ్వలేదు. సిద్దిపేటలో జరుగుతున్న రూ.1071 కోట్ల పనులనూ అర్థాంతరంగా రద్దు చేశారు. ఆ నిధులు వెంటనే పునరుద్ధరించాలి. ప్రభుత్వ వెటర్నరీ కాలేజీ, రంగనాయకసాగర్ టూరిజం, శిల్పారామం, స్పోర్ట్స్ స్టేడియం ఇలా అనేక పనులు రద్దు చేశారు. వీటిలో కొన్నిటిని కొడంగల్?కు రేవంత్ ఎత్తుకుపోయారు. ఇది ఒక ముఖ్యమంత్రి చేయాల్సిన పనేనా?. ఏ ముఖం పెట్టుకుని సిద్దిపేటకు వస్తున్నారు. మీరు రద్దు చేసిన గొప్పలు చెప్పుకోవడానికి

## ఆరు గ్యారెంటీల్లో అర గ్యారెంటీ కూడా అమలు లేదు

మొదటి తరువాయి



శనివారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఆరు గ్యారంటీల బిల్లుకు మద్దతు కోసం అన్నిపార్టీలకు లేఖలు రాస్తామని చెప్పుకొచ్చారు. 840 రోజులు అయినా ఆరు గ్యారంటీలు ఎందుకు అమలు చేయట్లేదని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు పెద్ద ఫ్రాడ్ అని ఎద్దేవా చేశారు. సీఎం సంతకం చేసిన ÷ల్ ఎందుకు దొరకడం లేదని నిలదీశారు. ఈ ఫైల్ ఢిల్లీ విమాన ప్రయాణంలో పోయిందా..?, ఎఫ్ఎస్ఎల్ అగ్నిప్రమాదంలో కాలిపోయిందా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్ సర్కార్ ఇంకా ఒక బ్జడెట్ మాత్రమే ప్రవేశపెట్టాల్సి ఉందని.. ఆరు గ్యారంటీలు ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీలు చట్టమైతే అన్నివర్గాలకు లాభం కలుగుతుందని చెప్పుకొచ్చారు. ప్రజల తరఫున ప్రైవేట్ మెంబర్ బిల్లు పెడుతున్నామని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. ఉమ్మడి ఏపీలో ప్రైవేట్ మెంబర్ బిల్లు ప్రవేశపెట్టిన చరిత్ర అసెంబ్లీకి ఉందని ప్రస్తావించారు.ఎన్టీఆర్ సీఎంగా ఉన్నప్పుడు.. బీజేపీ ప్రైవేట్ మెంబర్ బిల్లు పెట్టిందని మాజీ మంత్రి కేటీఆర్ చెప్పుకొచ్చారు. ప్రైవేట్ మెంబర్ బిల్లును పబ్లిక్ డొమైన్‌లో ఉంచుతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ బిల్లుకు మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రైవేట్ మెంబర్ బిల్లును బీజేపీ వ్యతిరేకించినా ఇబ్బంది లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓట్ల కోసం కోటి మోసాలు చేసిందని ధ్వజమెత్తారు. ప్రజల నుంచి ఓట్లు రాబట్టడానికి అడ్డగోలు హామీలు ఇచ్చిందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీల హామీల అమలు చట్టం ÷ల్‌పై సంతకం చేశారని ఉభయ సభల్లో గత గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తన ప్రసంగంలో చెప్పారని ప్రస్తావించారు.

# రాష్ట్ర బడ్జెట్‌పై ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నిరసన

**కరీంనగర్, మార్చి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి తగిన నిధులు కేటాయించకపోవడంపై ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ జిల్లా కమిటీలు తీవ్ర నిరసన వ్యక్తం చేశాయి. ఈరోజు కరీంనగర్‌లోని తెలంగాణ చౌరస్తా వద్ద బడ్జెట్ పత్రాలను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జల శ్రీకాంత్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరేష్ పటేల్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని, రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని, నిరుద్యోగులకు భృతి అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి ఇప్పుడు మాటలకే పరిమితమైందని అన్నారు. రాష్ట్రంలో




ఇప్పటికే 9,000 కోట్లకు పైగా బకాయిలు పెండింగ్‌లో ఉన్నా, బడ్జెట్‌లో వాటి ప్రస్తావన కూడా లేకపోవడం దారుణమని పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యేలు వ్యక్తిగత విమర్శలు తప్పితే విద్యారంగం, యువత సమస్యలపై చర్చే జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యారంగానికి కనీసం 30 శాతం నిధులు కేటాయించాలని, ఖాళీగా ఉన్న ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేయాలని, నిరుద్యోగ భృతిని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. జాబ్ క్యాలెండర్ ప్రకటనకే పరిమితమైందని, దాన్ని వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షుడు భోగేశ్వర్, జిల్లా కమిటీ సభ్యులు సందేశ్, మానస, రక్షక్, సన్నీ, నరేష్, నాగేష్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రాజ్‌కుమార్, సహాయ కార్యదర్శులు అశోక్, అరవింద్, సభ్యులు సోయం రమేష్, నాయకులు నవీన్, సీనా, సిరి, శ్రీకాంత్, శ్రీనాథ్, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల కాపరుల గొంగడి ధర్నాకు పిలుపు

**పెద్దపల్లి, మార్చి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
గొర్రెల కాపరుల హక్కులు, ఆత్మగౌరవం మరియు మార్కెట్ స్థలాల రక్షణ కోసం ఈ నెల 23న పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ముందు భారీ గొంగడి ధర్నా నిర్వహించనున్నట్లు గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం ప్రకటించింది. శనివారం శాంతినగర్‌లోని సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, జిల్లా అధ్యక్షుడు సలేంద్ర రాములు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల నరసయ్య యాదవ్ మాట్లాడుతూ, తమ జీవనోపాధి మరియు మార్కెట్ స్థలాలను కాపాడుకోవడానికి ఇది చారిత్రాత్మక పోరాటమని పేర్కొన్నారు. హక్కుల కోసం నిశ్శబ్దంగా ఉంటే భవిష్యత్తు అంధకారమవుతుందని, మనకోసం మనమే పోరాడాలని పిలుపునిచ్చారు. మార్చి 23న ఉదయం 10:30 గంటలకు కలెక్టరేట్ ముందు జరిగే




ధర్నాకు జిల్లాలోని ప్రతి గ్రామం నుండి యాదవులు, కురుమలు, గొర్రెల కాపరులు వందలాదిగా తరలిరావాలని కోరారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరూ తమ సాంప్రదాయ గొంగడి ధరించి వచ్చి ఐక్యతను, శక్తిని ప్రభుత్వానికి చాటి చెప్పాలని విజ్ఞప్తి చేశారు. ఇది కేవలం నిరసన మాత్రమే కాకుండా రాబోయే తరాల భవిష్యత్తు కోసం చేసే ఉద్యమమని వారు స్పష్టం చేశారు. అనంతరం గొంగడి ధర్నా ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నర్ల అంజయ్య యాదవ్, మండల అధ్యక్షుడు దాడి చంద్రమౌళి యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు బత్తిని లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన రఘువీర్ సింగ్

**పెద్దపల్లి, మార్చి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ జూలపల్లి, పెద్దాపూర్ గ్రామాలలో ముస్లిం సోదరుల ఆహ్వానం మేరకు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రంజాన్ మాసం ముస్లింలకు పవిత్రమైనది మాత్రమే కాకుండా మనసును, ఆలోచనలను శు ద్ధి చేసుకునే సమయం అని అన్నారు. ఉపవాసం ద్వారా మానసిక ప్రశాంతత, సహనం, నియంత్రణ, దయ వంటి విలువలు పెంపొందుతాయని, పేదలకు సహాయం చేయడం ద్వారా సమాజంలో ప్రేమ, సమానత్వం పెరుగుతుందని పేర్కొన్నారు. రంజాన్ పండుగ



క్షమాభిక్ష, కరుణ, శాంతి సందేశాన్ని ఇస్తుందని, ఈ పవిత్ర మాసంలో మనందరం మంచి మార్గంలో నడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాటకుల అనిల్, పెద్దాపూర్ గ్రామ సర్పంచ్ తొగరు శ్రీనివాస్, నాయకులు ఫజలుల్లా, లాల్ మహమ్మద్, ఇమామ్ ఆలీ, షాబోద్దిన్, రఫిక్, ఇలియాస్ అంకూస్, తాజోద్దిన్, అమీనుల్లా, ఖాజామియా, సల్మాన్, అన్వర్, హజారోద్దీన్, అసద్, అబ్బుమియా, ఆసిఫ్, సమీర్, రియాజ్, రహీమ్, హకీం, సల్మాన్ బాబర్, ఇమ్రాన్, ఫయాజ్, ఉప సర్పంచ్ జెకె యాదవ్, ఉయ్యాల వెంకటేశ్ గౌడ్, మద్దెల నరేశ్, గద్దమీది శ్రీనివాస్, అంకూస్, ఇమ్రాన్, ఇస్మాయిల్, గఫర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని జన ఔషధి కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి బండి సంజయ్ కుమార్

**కరీంనగర్, మార్చి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సామాన్య ప్రజలకు మెడిసిన్స్ కొనుగోలు భారంగా మారిన నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి జన ఔషధి కేంద్రాలను ఏర్పాటు చేసిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. శనివారం కరీంనగర్ ముకరంపురలోని డాక్టర్ స్ట్రీట్‌లో ఆయన జన ఔషధి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పేద ప్రజలకు వైద్యం భారంగా మారకూడదనే ఉద్దేశంతో ప్రధాని నరేంద్రమోదీ ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రవేశపెట్టారని, అదే విధంగా జన



ఔషధి కేంద్రాల ద్వారా తక్కువ ధరలకు నాణ్యమైన జనరిక్ మందులు అందుబాటులోకి తెచ్చారని అన్నారు. ప్రైవేట్ మెడికల్ షాపుల్లో మందులు అత్యంత ఖరీదైనవిగా మారడంతో, పేదలు చికిత్స పొందడంలో ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యను పరిష్కరించేందుకు జన ఔషధి కేంద్రాలు ఏర్పాటు చేశారని తెలిపారు. బ్రాండెడ్ మందులపై ఖర్చు తగ్గించడం, గ్రామీణ ప్రాంతాల్లో కూడా చౌక ధరలకే మందులు అందించడం, ప్రజలను జనరిక్ మెడిసిన్ వాడకానికి ప్రోత్సహించడం ఈ పథకం లక్ష్యమని ఆయన వివరించారు. కరీంనగర్ ప్రజలంతా ఈ కేంద్రాలను వినియోగించుకొని చౌక ధరకే మెడిసిన్స్ పొందాలి" అని బండి సంజయ్ సూచించారు.

# రంజాన్ పండుగను పురస్కరించుకొని చిన్న ఆచంపల్లి ఈద్గా వద్ద ప్రార్థనలు



**గంగాధర, మార్చి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ జిల్లా గంగాధర మండలం చిన్న ఆచంపల్లి గ్రామంలో రంజాన్ పండుగ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. నెలరోజుల ఉపవాస దీక్షల అనంతరం గ్రామంలోని ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చిన్న ఆచంపల్లి ముస్లిం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు మొహమ్మద్ అంకూస్ మాట్లాడుతూ, గత 50 సంవత్సరాలుగా గర్షకుర్తి, విలాసాగర్, పెద్ద ఆచంపల్లి, చిన్న ఆచంపల్లి, గట్టుబూత్కూర్ గ్రామాల ముస్లింలు రంజాన్, బక్రీద్ పండుగలకు ఈ ఈద్గా వద్దనే ప్రార్థనలు నిర్వహిస్తున్నారని తెలిపారు. పూర్వపు ఈద్గా శిథిలావస్థకు చేరుకోవడంతో వెనుకభాగంలో కొత్త ఈద్గా నిర్మించామని, భవిష్యత్తులో కూడా ఇక్కడే ప్రార్థనలు కొనసాగుతాయని చెప్పారు. ఇమామ్ బిలాల్ మాట్లాడుతూ, రంజాన్ పండుగ ముస్లింలకు అత్యంత పవిత్రమైనది అని, నెలరోజుల ఉపవాస దీక్షల అనంతరం ఈ రోజు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించడం ఆనందకరమని అన్నారు. కొత్త ఈద్గాలో ప్రార్థనలు చేయడం ప్రత్యేకమైన అనుభూతి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న ఆచంపల్లి, పెద్ద ఆచంపల్లి, గట్టుబూత్కూర్, గర్షకుర్తి, విలాసాగర్ గ్రామాల ముస్లింలు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు



**సిరిసిల్ల , మార్చి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ శిక్షణ మహా అభియాన్--2026 కార్యక్రమంలో భాగంగా గంభీరావుపేట మండలంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. మండల అధ్యక్షుడు కోడే రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ముఖ్య అతిథిగా హాజరై, కార్యకర్తలు, నాయకులను ఉద్దేశించి పార్టీ విశిష్టత, సిద్ధాంతాలపై వివరించారు. శిక్షణ తరగతుల మండల ఇంచార్జ్, జిల్లా ఉపాధ్యక్షుడు మల్లారం సంతోష్ రెడ్డి బూత్ నిర్మాణంపై మార్గదర్శకత్వం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధులు దేవసాని కృష్ణ ప్రసాద్ రెడ్డి, మండల సర్పంచులు, ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠాపన



**పాలకుర్తి, మార్చి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పాలకుర్తి మండలం ఈశాల తక్కల్లపల్లి గ్రామంలోని శ్రీ కోదండరామాలయంలో అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠాపన మహోత్సవం శనివారం కన్నుల పండువగా జరిగింది. భక్తజన సందోహం మధ్య ఈ కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించబడింది. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కుశనపల్లి కనకమ్మ బుగ్గయ్య స్వంత ఖర్చుతో పది అడుగుల విగ్రహాన్ని నిర్మించి, సర్పంచ్ బండి శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. వాస్తు ప్రకారం స్థల సేకరణ చేసి గద్దె నిర్మాణం చేపట్టి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. హనుమాన్ విగ్రహాన్ని ఆలయానికి తీసుకువచ్చే సమయంలో మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. వేదపండితులు నవగ్రహ పూజలు, హోమాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం హైడ్రా సహాయంతో జాగ్రత్తగా గద్దెపై విగ్రహాన్ని ప్రతిష్ఠించగా, భక్తులు జై శ్రీరాం, జై హనుమాన్ అంటూ జయజయధ్వానాలు చేశారు. భక్తులు తండోపతండాలుగా వచ్చి హనుమాన్ స్వామిని దర్శించుకుని మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఒడ్నాల జ్యోతి రాజు, వార్డు సభ్యులు, మాజీ ఎంపీపీ ఎర్రం స్వామి, ఆలయ కమిటీ సభ్యులు, భజన మండలి సభ్యులు, హనుమాన్ మాలధారణ స్వాములు, గ్రామస్థులు పాల్గొన్నారు.

నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దిన పత్రిక
ఆదివారం 22 మార్చి 2026

# ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ సమక్షంలో పలు సేవా కార్యక్రమాలు



**కరీంనగర్, మార్చి 21(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండర్ గంపా నాగేశ్వరరావు 63వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ హౌసింగ్ బోర్డు కాలనీ, బొమ్మకల్ బైపాస్ రోడ్డులోని వీరబ్రహ్మేంద్ర అనాథ వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు పండ్లు, బ్రెడ్‌తో పాటు వాటర్ మిలన్ కట్ చేసి పంపిణీ చేశారు. గంపా నాగేశ్వరరావు యువతలో మార్పు కోసం ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ ద్వారా చేసిన సేవలను పాల్గొన్నవారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇజ్జగిరి శ్రీనివాస్, బాలకిషన్, తిరుపతి, లింగమూర్తి, అప్పాల మల్లయ్య, వూట్కూరి శ్రీనివాస్ రెడ్డి, నాగేశ్వరరావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్‌పై ఏఐఎఫ్‌బి విమర్శలు




**కరీంనగర్, మార్చి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

రాష్ట్ర బడ్జెట్లో సంక్షేమ రంగాలకు ప్రభుత్వం కోత పెట్టిందని, ఇది పేదలు, దళితులు, రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగించిందని అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ ఆరోపించారు. వ్యవసాయ, దళిత, గృహనిర్మాణం, నీటిపారుదల, విద్యుత్ వంటి ముఖ్య రంగాలకు గత బడ్జెట్‌తో పోలిస్తే ఈసారి నిధులు తగ్గించారని, ఇది ఆందోళనకరమని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలుకు ఎలాంటి నిర్దిష్ట ప్రతిపాదనలు లేవని విమర్శించారు. రైతు భరోసా కోసం రూ.25 వేల కోట్లు అవసరముంటే, కేవలం రూ.18 వేల కోట్లు మాత్రమే ప్రతిపాదించారని, మహాలక్ష్మి పథకంలో మహిళలకు రూ.2,500 ప్రస్తావనే లేదని తెలిపారు. కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు ఎలాంటి నిధుల కేటాయింపులు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 30 లక్షల కుటుంబాలకు ఇండ్లు లేనివారున్నా, ఈ బడ్జెట్‌లో కేవలం రూ.5,500 కోట్లు మాత్రమే ప్రతిపాదించారని, నిరుద్యోగులకు ఉపాధి, నిరుద్యోగ భృతి ప్రస్తావనే లేకపోవడం దారుణమని అన్నారు. ఈ బడ్జెట్ పూర్తిగా అంకెల గారడి, వాస్తవాలకు దూరంగా ఉంది. ప్రభుత్వం పునరాలోచించి బడ్జెట్‌ను సవరించి, ప్రాధాన్యత కలిగిన రంగాలకు తగిన నిధులు పెంచాలి అని బండారి శేఖర్ డిమాండ్ చేశారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు

**బోడుప్పల్, మార్చి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**



రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని బోడుప్పల్ రాజీవ్‌నగర్ కాలనీ డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారుల అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మైనారిటీ సోదరులు షేక్ అజీజ్, మొహమ్మద్ షఫీరుద్దీన్‌లు డబుల్ బెడ్‌రూమ్ కుటుంబ సభ్యులకు స్వీట్లు, షేర్‌కుర్మా పంచిపెట్టుకుంటూ పరస్పరం శుభాకాంక్షలు తెలియజేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు చిప్పల శ్రీధర్ మాట్లాడుతూ, "ముస్లిం సోదరసోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు. కుల, మతాలకు అతీతంగా మన లబ్ధిదారులు ఒక ఉదాహరణ. మతాల పండుగలను గౌరవించడం మన అందరి బాధ్యత" అని పేర్కొన్నారు. గౌరవ అధ్యక్షుడు అన్నందాసు బిక్షపతి మాట్లాడుతూ, "డబుల్ బెడ్‌రూమ్ మౌలిక వసతుల విషయంలో మేము కులాలు, మతాలు చూడలేదు. అందరికీ సమానంగా వసతులు కల్పించాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు చిప్పల శ్రీధర్, గౌరవ అధ్యక్షుడు అన్నందాసు బిక్షపతి, ప్రధాన కార్యదర్శి తుక్కోజీ అమరేందర్, ఇంచార్జ్ గోరిగే సంతోష్‌కుమార్, ఈదుల వెంకటేష్, మొహమ్మద్ షఫీరుద్దీన్, షేక్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ కవితా దినోత్సవం

**కరీంనగర్, మార్చి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**




కోటా హైస్కూల్‌లో శనివారం జరిగిన ప్రపంచ కవితా దినోత్సవ కవి సమ్మేళనంలో కవులు అమెరికా సామ్రాజ్యవాదం, యుద్ధాలు, నిరంకుశత్వాలపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. అమెరికా ఇజ్రాయిల్‌తో కలిసి ఇరాన్‌పై దాడి చేసి పశ్చిమాసియా చమురు సంపదను అతలాకుతలం చేసిందని, మానవత్వాన్ని మరిచి అమానుషంగా ప్రవర్తిస్తోందని కవులు తమ కవిత్వాల ద్వారా నిరసన వ్యక్తం చేశారు. విశ్వ సాహితీ కళా వేదిక, శరత్ సాహితీ కళాస్రవంతి సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కవి సమ్మేళనానికి ప్రముఖ వైద్య నిపుణులు డా. సిహెచ్. విజయకుమార్, ఆర్కిటెక్ట్ కోల అన్నారెడ్డి, కోటా గ్రూప్స్ అధినేత డా. డి. అంజిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై కవులకు శుభాకాంక్షలు తెలిపారు. డా. విజయకుమార్ మాట్లాడుతూ ప్రపంచ శాంతి, సర్వమానవ సౌభాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ కవితను వినిపించారు. కవిసమ్మేళనానికి విశ్వ సాహితీ కళా వేదిక అధ్యక్షుడు వెలుమల జైపాల్ రెడ్డి అధ్యక్షత వహించారు. శరత్ సాహితీ కళాస్రవంతి అధ్యక్షుడు డా. సబ్బని లక్ష్మీనారాయణ, కార్యదర్శి సంకేపల్లి నాగేంద్రశర్మలు గౌరవ అతిథులుగా హాజరై తమ కవితలను వినిపించారు. 1999లో యునెస్కో పిలుపునిచ్చిన ప్రపంచ కవితా దినోత్సవం ఈ ఏడాది 27వసారి జరుపుకుంటున్నామని, ఇది గొప్ప సందర్భమని డా. సబ్బని లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాహితీవేత్తలు అన్నాడి గజేందర్ రెడ్డి, డా. మిరియాల శ్రీనివాస్, కముటం రమేష్, యువకవులు తరిగొప్పుల కుమారస్వామి, పోరండ్ల రాజేశం, కొత్తకొండ మంజుల, గుగ్గిళ్ళ జనార్ధనాచారి, నారాయణ రెడ్డి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు. కవితలు చదివిన కవులను శాలువాలతో సత్కరించి, సర్టిఫికేట్లు అందజేశారు.

# అకాల వర్షాల వల్ల రైతులకు భారీ నష్టం

**హుస్నాబాద్,మార్చి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**



అక్కన్నపేట మండలంలో అకాల వర్షాలు, పిడుగులు, ఈదురుగాలులతో రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని బీజేపీ మండల కార్యదర్శి భానోత్ అనిల్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఎండల కారణంగా బోర్లు, బావులు ఎండిపోవడంతో వరి పంటలు నష్టపోయిన రైతులకు, ఇప్పుడు అకాల వర్షాలు మరింత దెబ్బతీశాయని తెలిపారు. "మూలిగే నక్కపై తాటిపండు పడినట్లుగా వరి, మొక్కజొన్న పంటలు పూర్తిగా నష్టపోయాయి. మామిడి తోటల రైతులు కూడా భారీగా నష్టపోయారు. పండ్లన్నీ రాలిపోవడంతో లక్షల రూపాయల పెట్టుబడులు వృథా అయ్యాయి అని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన వ్యవసాయ, రెవెన్యూ అధికారులతో గ్రామాల వారీగా పర్యటించి నష్టాల అంచనా వేసి వెంటనే పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. గతంలో కూడా అకాల వర్షాలు, ఎండల వల్ల నష్టపోయిన రైతులకు ఇప్పటివరకు పరిహారం అందలేదని, ఈ విషయంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించి వరి, మొక్కజొన్న రైతులకు ఎకరానికి రూ.30 వేల చొప్పున, మామిడి తోట రైతులకు ఎకరానికి రూ.50 వేల చొప్పున పరిహారం అందించాలని కోరారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే జిల్లా, మండల అధికారులతో కలిసి నష్టాల అంచనా వేసి రైతులకు పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా సురవరం ప్రతాపరెడ్డి

# పద్య సౌరభం ఆవిష్కరణ

**కరీంనగర్, మార్చి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**



తెలంగాణ సారస్వత పరిషత్తు, జాతీయ సాహిత్య పరిషత్ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రముఖ కవి, అవధాని డా. గంద్ర లక్ష్మణరావు రచించిన సురవరం ప్రతాపరెడ్డి పద్య సౌరభం గ్రంథ ఆవిష్కరణ మరియు అంకితోత్సవ కార్యక్రమం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ జి.వి. శ్యాంప్రసాద్ లాల్, ఐ.ఏ.ఎస్. మాట్లాడుతూ, నిజాం నిరంకుశ పాలనలో తెలంగాణ సమాజంలో చైతన్యాన్ని రగిలించిన వైతాళికుడు, సాహిత్య పరిశోధకుడు, సామాజిక సంస్కర్తగా సురవరం ప్రతాపరెడ్డి నిలిచిపోయారని అన్నారు. ఆయన రచించిన ఆంధ్రుల సాంఘిక చరిత్ర తెలుగు జాతి చేతనత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పిందని, గోల్కొండ పత్రిక ద్వారా తెలుగు భాషా వికాసానికి వేదిక కల్పించారని ప్రశంసించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పూర్వ అధ్యక్షుడు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీకగా, భాషా యాస, సంస్కృతుల పరిరక్షణలో ప్రతాపరెడ్డి మహనీయుడని అన్నారు. గంద్ర లక్ష్మణరావు రచించిన ఈ గ్రంథం విద్యార్థులకు, పరిశోధకులకు దిక్సూచిగా నిలుస్తుందని పేర్కొన్నారు. తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య ఎల్లూరి శివారెడ్డి మాట్లాడుతూ, ప్రతాపరెడ్డి పద్య రచనలను సమగ్రంగా పరిశీలించి గ్రంథ రూపంలో వెలువరించడం అభినందనీయమని అన్నారు. జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షుడు గాజుల రవీందర్ సభాధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఆచార్య జుర్రు చెన్నయ్య, డా. సురవరం కృష్ణవర్ధన్ రెడ్డి, మావుడూరి సూర్యనారాయణ మూర్తి, గద్దర్ అవార్డు గ్రహీత పొన్నం రవిచంద్ర, సంగనభట్ల నర్సయ్య, కొండా లక్ష్మీకాంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవులు, సాహితీవేత్తలు, పరిశోధకులు పాల్గొని ప్రతాపరెడ్డి పద్య సాహిత్యంపై విశ్లేషణలు చేశారు. కవులను శాలువాలతో సత్కరించి, సర్టిఫికేట్లు అందజేశారు.

# మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశాం

## -ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.

**దేవరకొండ మార్చి 21. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**





నల్లగొండ జిల్లా,పిఏ పల్లిమండలంలోని బాలాజీ నగర్ తండా, కేశంనేనిపల్లి తండాలలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలు నాయక్,ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించి, ఇంటి యజమానికి శుభాకాంక్షలు తెలియజేశారు. కొండమల్లేపల్లి మండలంలోని గౌరికుంట తండాలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ,మహిళా సాధికారతే లక్ష్యంగా ఇందిరమ్మ ప్రభుత్వం సంక్షేమ పథకాలను మహిళా లబ్ధిదారుల పేరున అందిస్తూ..రాష్ట్ర అభివృద్ధిలో కూడా వారిని ప్రజా ప్రభుత్వం భాగస్వాములను చేస్తోంది అని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో చరిత్ర సృష్టించాం. ఒక్కో ఇంటికి రూ.5 లక్షల మంజూరు. మొదటి దశలోనే రూ.4.5 లక్షల ఇళ్ల నిర్మాణం ప్రారంభం. ఇందిరమ్మ ఇళ్ల కోసం రూ.22,500 కోట్లు భారీ కేటాయింపుచేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మండల ముఖ్య నాయకులు, సర్పంచులు, గ్రామ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గౌడ కార్పొరేషన్లకు నిధులు కేటాయింపులో విఫలమైన ప్రభుత్వం

**హుస్నాబాద్, మార్చి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్‌లో గౌడ కార్పొరేషన్‌కు నిధులు కేటాయించకపోవడం తీవ్ర అన్యాయమని గౌడ సంఘం మోకు దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. హుస్నాబాద్ పట్టణంలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ ఆయన,గీత కార్మికులకు కార్పొరేషన్ ఉన్నప్పటికీ చైర్మన్ లేకపోవడంతో సమస్యలు పెరిగాయి. బడ్జెట్‌లో సరియైన నిధులు లేకపోవడం వల్ల ఎక్స్గ్రేషియా చెల్లింపులు, వృద్ధాప్య పింఛన్లు, ప్రమాద బీమా వంటి అంశాలు పూర్తిగా నిర్లక్ష్యం అయ్యాయి అని అన్నారు.సిద్దిపేట జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో హెల్త్ క్యాంప్ పేరిట కార్మికులకు సర్టిఫికెట్లు ఇవ్వడంలో వివక్ష చూపుతున్నారని ఆరోపిస్తూ, వెంటనే ఆ క్యాంప్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. గీత కార్మికుల గుర్తింపు కార్డులు పొందడంలో ఎక్సైజ్ కార్యాలయాల చుట్టూ తిరిగినా ఫలితం లేకుండా పోతుందని, తాటి చెట్లు,



ఈత చెట్లను నరికి వేసినా అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.కార్పొరేషన్‌కు 1000 కోట్లు ప్రత్యేక నిధులు కేటాయించి, చైర్మన్‌ను నియమించాలి. కార్మికులకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలి. అలాగే హుస్నాబాద్ పట్టణంలో గౌడ కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకోవాలి అని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర నాయకులు బుర్ర వెంకన్న గౌడ్, పరకాల శ్యాంసుందర్ గౌడ్, బుర్ర జగన్ గౌడ్, గోపగోని అరవింద్ గౌడ్, శ్రీనివాస్, అశోక్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతికగా రంజాన్ పండుగ

**మానకొండూర్, మార్చి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ముస్లింల పవిత్ర మాసంలో జరుపుకునే రంజాన్ పండుగ లౌకికవాదానికి, మత సామరస్యానికి ప్రతీక అని టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ముస్లిం సోదరులను కలిసి అలయ్ బలయ్ తీసుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మత సామరస్యంతోనే హిందూ--ముస్లింలలో శాంతి, సహనం, సౌభ్రాతృత్వం, ప్రేమాభిమానాలు వెల్లివిరుస్తాయని, రంజాన్ పండుగ దోహదపడుతుందని పేర్కొన్నారు. ఉపవాసం, ప్రార్థనలు, దానధర్మాలు మానవాళికి ఆదర్శమని, ప్రజలంతా అల్లాహ్ కరుణతో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించనున్న వివో భవనానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధిలో మహిళా సాధికారతే అత్యంత





కీలకమని అన్నారు.రేవంత్ ప్రభుత్వం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను అందజేస్తోందని, ఇప్పటి వరకు మూడు విడతల్లో రుణాలు ఇచ్చినట్టు తెలిపారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి, రాష్ట్రంలో కోటిమంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. తిమ్మాపూర్ మండలం ఇందిరానగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన పీసీఆర్ బ్యాంక్వెట్ హాల్‌ను శనివారం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.బీఆర్ఎస్‌కు చెందిన పర్లపల్లి గ్రామ సర్పంచ్ సూరం స్వప్న, ఆమె భర్త మహేందర్ రెడ్డి, వార్డు సభ్యులు స్వరూప, రజిత, రవళి, రెడ్డి సంఘం అధ్యక్షుడు గునుకుల మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కాంగ్రెస్ కండువాలు కప్పి వారిని ఆహ్వానించారు. గ్రామాభివృద్ధి, పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్టు స్వప్న మహేందర్ రెడ్డి తెలిపారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన అంకు సురేందర్

**వంగూరు, మార్చి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

వంగూరు మండల పరిధిలోని పోల్కంపల్లి గ్రామంలో రంజాన్ పర్వదినం సందర్భంగా ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు అంకు సురేందర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రంజాన్ పర్వదినం శాంతి, సహనం, సౌభ్రాతృత్వానికి ప్రతీక. ఉపవాసదీక్షల ద్వారా మనస్సును పవిత్రం చేసుకుంటూ, పేదలకు సహాయం చేయడం ఈ పండుగ యొక్క ప్రధాన ఉద్దేశ్యం. ఈ పవిత్రమైన రోజులు మానవత్వాన్ని పెంపొందించడానికి, పరస్పర గౌరవాన్ని బలపరచడానికి ఎంతో దోహదపడతాయి" అని పేర్కొన్నారు.అలాగే అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి సఖ్యతతో జీవించాలని, సమాజంలో ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు. రంజాన్ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, శాంతి, ఐశ్వర్యం నింపాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో జూపల్లి చిన్న జంగయ్య, బండపల్లి గోపాల్, నరేందర్ గౌడ్, కొల్లే శేఖర్, పుప్పాల రవీందర్, డొక్కు పరశురాములు, సుర్వి శంకర్, ముస్లిం సోదరులు మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



# మంత్రి వివేక్ వెంకటస్వామి సమక్షంలో అభివృద్ధి పనులకు శ్రీకారం




**చెన్నూరు, మార్చి 21(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

చెన్నూరు పట్టణంలో కోటి 87 లక్షల నిధులతో అమృత్ 2.0 పథకం ద్వారా కుమ్మరి కుంట పునర్జీవ అభివృద్ధి పనులకు కార్మిక--మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చెన్నూరు నియోజకవర్గంలో శాశ్వత మంచినీటి కరువును తొలగించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. త్రాగునీటి సమస్య పరిష్కారానికి 100 కోట్లతో అమృత్ స్కీమ్ పథకానికి నిధులు మంజూరయ్యాయని, నిర్మాణ పనులు జరుగుతున్నాయని చెప్పారు. మిషన్ భగీరథ ప్రాజెక్ట్ విఫలమైందని, చెన్నూరుకు గోదావరి నుంచి లింక్ కనెక్టివిటీ ద్వారా 45 కోట్లతో నీళ్లు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నామని వివరించారు.ఈ విషయంపై ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలసి నిధులు ఇవ్వాలని కోరినట్టు వెల్లడించారు. త్వరలో చెన్నూరు నియోజకవర్గంలో మంచినీటి కరువు ఉండదని ధీమా వ్యక్తం చేశారు. కుమ్మరి కుంట సుందరీకరణ పనులకు కోటి 87 లక్షల నిధులు మంజూరు చేసి, దీన్ని టూరిజం సెంటర్‌గా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని అన్నారు.

# రాజ్యసభలో తెలంగాణ గళం వినిపించాలి

-- ఉప్పల శ్రీనివాస్ గుప్త



**ఎల్బీనగర్, మార్చి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

రాజ్యసభలో తెలంగాణ గళాన్ని పార్లమెంట్ సాక్షిగా వినిపించాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త ఆకాంక్షించారు.రాజ్యసభ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన వేం. నరేందర్‌రెడ్డిని ఉప్పల శ్రీనివాస్ గుప్త మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.రాజ్యసభకు ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ప్రజల సమస్యలను పార్లమెంట్ వేదికగా ప్రస్తావించి వారి అభ్యున్నతికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఇకపై కూడా ప్రజా సేవలో మరింత చురుకుగా వ్యవహరిస్తూ, రాష్ట్ర అభివృద్ధికి తన వంతు పాత్ర పోషించాలని కోరారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు



**వంగూరు, మార్చి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

వంగూరు మండల కేంద్రంలో శనివారం రంజాన్ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.మజీద్ కమిటీ చైర్మన్ షమీంఖాన్ మాట్లాడుతూ, "మహమ్మద్ ప్రవక్త చూపించిన మార్గంలో ముస్లింలందరూ నడవాలి. రంజాన్ పర్వదినం ఆధ్యాత్మికత, శాంతి, సోదరభావానికి ప్రతీక" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ సభ్యులు ఆరిఫ్ ఖాన్, హమీద్, అయూబ్ ఖాన్, గాఫుర్, జహంగీర్, రఫీ, ఖాయం, మన్సూర్ ఖాన్, గని అలాజీ, ఖలీల్, ఖలీల్ సయ్యద్, యూసఫ్, జానీ, అన్వార్, సదం, చందపాష్, ఖదీర్‌తో పాటు మత పెద్దలు, ముస్లిం యువకులు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు

**మహేశ్వరం, మార్చి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**





రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి.మహేశ్వరం ఎస్సై ప్రసాద్ పర్యవేక్షణలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, శాంతియుత వాతావరణంలో కార్యక్రమం నిర్వహించారు.ఇస్లాం మతంలో అత్యంత పవిత్రమైన ఈ రంజాన్ నెలలో ఉపవాసదీక్షలు, ప్రార్థనలు మనసును పవిత్రం చేసుకోవడానికి, మంచి మార్గంలో నడవడానికి, పరస్పర ప్రేమాభిమానాలను పెంపొందించడానికి ఒక మంచి అవకాశం అని గ్రామ ప్రజలు పేర్కొన్నారు.పేదలకు దానం చేయడం ద్వారా సమాజంలో సమానత్వం పెరుగుతుందని, రంజాన్ మాసం ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం, శాంతి, ఆరోగ్యం, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షించారు.గ్రామ ప్రజలు ముస్లిం సోదరసోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.


# శ్రీరామ శోభాయాత్రకు ఆహ్వానం

**షాద్‌నగర్, మార్చి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**



షాద్‌నగర్ పట్టణంలోని స్థానిక కార్యాలయంలో బిజెపి రాష్ట్ర నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డిని హిందూ వాహిని సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయనను శ్రీరామ శోభాయాత్రకు రావాలని ఆహ్వానించారు.కార్యక్రమంలో చెట్ల వెంకటేష్, క్యామ మహేష్, పసులోటి శ్రావణ్, గుడాల రమేష్, మహేష్, కుడుముల బాల్‌రాజ్, శ్రావణ్‌తో పాటు హిందూ వాహిని సభ్యులు పాల్గొన్నారు.

## మానవా.....
## నువ్వు మారవా



..........................................


అనుబంధాలు విచ్ఛిన్నం
అను బాంబులు విస్ఫోటనం
పరమాణువులోని సూక్ష్మాన్ని కనుగొన్నారు
మానవత్వ మోక్షాన్ని మరిచారు
ప్రకృతిని వికృతం చేసి
పర్యావరణానికి పరాభవం చేశారు
సహజ నిక్షేపాలను బుగ్గిపాలు చేసి
సముద్ర జీవులకు సంక్షోభం తెచ్చారు
ఎవరికి ఎవరు శత్రువులో
ఎవరికి ఎవరు మిత్రులో
ఎవరు బలైపోతున్నారో
ఎవరు బాగుపడుతున్నారో
తెలియని గందరగోళం
తగలబడిపోతుంది భూగోళం
యుద్ధం ఆగుతుందా?
కొనసాగుతుందా....
విఫలమయ్యేదెవరో?
సఫలమయ్యేదెవరో?
శాంతి చేర్చలేమో గాని....
అశాంతి ప్రబలుతుంది
సామాన్యుల గుండెల్లో
అలజడి రేగుతుంది
ఐకమత్యం మాటేమో గాని
ఐక్యరాజ్యసమితి హాయిగా
నిద్రపోతుంది

Ch. శ్రీనివాస్
ప్రభుత్వ ఉపాధ్యాయుడు
స్వగ్రామం....ఎలిగేడు
(అమెరికా, ఇజ్రాయిల్, గల్ఫ్ ......ఇరాన్
దేశాల మధ్య జరిగే యుద్ధం త్వరలోనే ఆగిపోవాలని,శాంతి నెలకొనాలని ఆశిస్తూ...



# ఎమ్మెల్యే బాలు నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యురాలు

- యేకుల అనితసురేష్.
- ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పని చేయాలని ఎమ్మెల్యే సూచన
-ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా కృషి, సామాజిక న్యాయం, ప్రజా రక్షణే ధ్యేయంగా పనిచేస్తా: యేకుల అనితసురేష్



**దేవరకొండ మార్చి 21. (నీలగిరి ఎక్స్ ప్రెస్).** నల్గొండ జిల్లా స్థాయి నిఘా మరియు పర్యవేక్షణ కమిటీ నూతన సభ్యురాలిగా ప్రభుత్వం నియమించిన యేకుల అనితసురేష్ శనివారం దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. తనపై నమ్మకంతో ప్రభుత్వం ఈ బాధ్యతాయుతమైన పదవిని అప్పగించినందుకు మరియు ఈ ప్రక్రియలో సహకరించినందుకు ఎమ్మెల్యేకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ అనిత సురేష్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి, అభినందనలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, జిల్లా యంత్రాంగంలో ఈ కమిటీ పాత్ర అత్యంత కీలకమని కొనియాడారు. "ప్రభుత్వం సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, రక్షణ కల్పించే ఉద్దేశంతో ఈ కమిటీలను ఏర్పాటు చేసింది. ముఖ్యంగా సామాజికంగా వెనుకబడిన వర్గాలకు, అట్టడుగున ఉన్న ప్రజలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు సక్రమంగా అందుతున్నాయా లేదా అని నిరంతరం పర్యవేక్షించాలి" అని ఆయన సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగే సమావేశాల్లో వాటిని ప్రస్తావించి, ప్రభుత్వ పథకాలు మరియు పరిహారం బాధితులకు సకాలంలో అందేలా చూడాలని ఆయన స్పష్టం చేశారు. అనంతరం యేకుల అనిత సురేష్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన గౌరవ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి మరియు ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. "ప్రభుత్వం కల్పించిన ఈ గొప్ప అవకాశాన్ని ఒక పవిత్రమైన బాధ్యతగా భావిస్తాను. జిల్లాలో సామాజిక వివక్షత లేని సమాజం కోసం, సామాజిక సామరస్యం పెంపొందించడం కోసం నా వంతు కృషి చేస్తాను" అని ఆమె అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు బాధితులకు తక్షణ న్యాయం జరిగేలా చూడటమే తన ప్రథమ ప్రాధాన్యత అని, ప్రజలకు మరియు జిల్లా యంత్రాంగానికి మధ్య ఒక బలమైన వారధిలా పనిచేస్తానని ఆమె పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడ సైదులు, దేవరకొండ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ నల్గొండ జిల్లా అధ్యక్షులు మద్దిమడుగు భిక్షపతి, వివిధ సామాజిక సంఘాల ప్రతినిధులు మరియు ప్రముఖ నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ తోనే మైనారిటీల సంక్షేమం

**-దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు .**
**-బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ .**



**దేవరకొండ మార్చి 21. (నీలగిరి ఎక్స్ ప్రెస్).** బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ నేతృత్వంలోని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ తోనే మైనారిటీల సంక్షేమం సాధ్యమని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరసోదరీమణులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈద్గా అభివృద్ధి కోసం కేసీఆర్ సర్కార్ అవసరమైన నిధులను మంజూరు చేసిందన్నారు. ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం పాటుపడుతున్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని పునరుద్ఘాటించారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరిగింది అని అన్నారు. పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా నెలరోజుల పాటు ఉపవాస దీక్షలతో రంజాన్ మాసం శాంతి,ప్రేమ,దయ , సౌభ్రాతృత్వ గుణాలను పంచుతుందని,తెలంగాణలో గంగా జమునా తహజీబ్ కు రంజాన్ పర్వదినం ప్రతీక అని ఆయన తెలిపారు. మైనారిటీల సంక్షేమం కోసం కేసీఆర్ సర్కార్ అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలు ముస్లింల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని, నేటికీ గుణాత్మక ఫలితాలనిస్తున్నాయని అన్నారు. దేవరకొండ నియోజకవర్గ ప్రజలంతా భక్తి, శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో రంజాన్ పండుగను జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ పండుగ

-కడ్తాల్ లో ఘనంగా రంజాన్ పండుగ







**కడ్తాల్, మార్చి 21 ( నీలగిరి ఎక్స్ ప్రేస్ )** రంజాన్ పండుగ మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు అన్నారు. శనివారం రంజాన్ పర్వదినం సందర్భంగా కడ్తాల్ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో ప్రార్థనలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. రంజాన్ మాసంలో కుల మతాలకు అతీతంగా ముస్లింలకు ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం జరుగుతుందని గుర్తు చేశారు.. ఆయా కార్యక్రమాల్లో పిసిసి సభ్యుడు శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా, మార్కెట్ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ వెంకటేష్ గుప్తా,డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పి టిసి దశరథ్ నాయక్, సర్పంచి బిక్షపతి, మాజీ సర్పంచి లక్ష్మి నర్సింహారెడ్డి, ఆయా గ్రామాల్లో సర్పంచులు, ఉపసర్పంచిలు, నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తే గుణపాఠం తప్పదు

-- సీనియర్ నాయకుడు అంతటి మల్లేష్



**అచ్చంపేట, మార్చి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అచ్చంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని విమర్శించే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అంతటి మల్లేష్ ఘాటుగా వ్యాఖ్యానించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాదిగలకు రాష్ట్రంలో సముచిత స్థానం కల్పించారని, ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి, ఎస్సీ వర్గీకరణ అంశాన్ని అసెంబ్లీలో తీర్మానం చేసి విజయపథంలో నడిపించారని ఆయన గుర్తుచేశారు.కొంతమంది ఉద్దేశపూర్వకంగా అసత్య ఆరోపణలు చేస్తూ కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తున్నారని, ఇలాంటి చర్యలను అచ్చంపేట నియోజకవర్గ మాదిగ నేతలు సహించరని మల్లేష్ స్పష్టం చేశారు.అచ్చంపేట క్యాంప్ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ, "కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మాదిగలకు మంత్రివర్గంలో సముచిత స్థానం కల్పించడమే కాకుండా, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, విప్, విభాగాధ్యక్ష పదవులు ఇచ్చింది. స్థానికంగా కూడా మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్, సర్పంచ్, మండల అధ్యక్ష పదవులు మాదిగలకు లభించాయి" అని వివరించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు అధికారంలో ఉన్నప్పటికీ మాదిగలకు తగిన అవకాశాలు కల్పించలేదని ఆయన విమర్శించారు.ఈ సమావేశంలో అడ్వకేట్ సూర్యపల్లి, మస్తాన్, ఎస్సీ సెల్ తాలూకా అధ్యక్షుడు చింతల రాజ్‌గోపాల్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుచ్చి రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై చంద్రశేఖర్‌కు నివాళులర్పించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**జమ్మికుంట, మార్చి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ఇల్లందకుంట మండలం సీతంపేట గ్రామంలో ఉదయం బలవన్మరణానికి పాల్పడిన కరీంనగర్ పట్టణ 2వ టౌన్ ఎస్సై చంద్రశేఖర్ పార్థివదేహానికి కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అంతిమ యాత్రలో పాల్గొన్నారు.ఒకే కుటుంబం నుండి తక్కువ వ్యవధిలో ఇద్దరు మరణించడం చాలా బాధాకరమని, వారి కుటుంబం ధైర్యంగా ఉండాలని కోరుతూ, వారికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నిరాశపరిచిన రాష్ట్ర బడ్జెట్

-- బీఆర్ఎస్ యువ నాయకుడు పోలే అశోక్ విమర్శ



**వెల్దండ, మార్చి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వెల్దండ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు పోలే అశోక్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడవ పూర్తిస్థాయి రాష్ట్ర బడ్జెట్ కూడా అంకెల గారడిగా మారిందని, తెలంగాణ సమాజాన్ని మరోసారి నిరాశపరిచిందని ఘాటుగా విమర్శించారు.రైతులకు రెండు పంటలకు కలిపి రూ.15 వేల రైతు భరోసా, వ్యవసాయ కూలీలకు రూ.12 వేల సహాయం ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్‌లో మొండి చేయి చూపిందని ఆయన ఆరోపించారు. మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి నిరుద్యోగులను నిరాశపరిచిందని, పెన్షన్లు పెంచుతామని చెప్పి చివరికి నిరాశ మిగిల్చిందని పేర్కొన్నారు.యువతకు నిరుద్యోగ భృతి విషయంలో నిరాశే మిగిలిందని, కోటి చీరలు, ఇందిరమ్మ జీవిత బీమా వంటి పథకాలు ప్రకటించినా వాటి అమలుకు కావలసిన నిధులు బడ్జెట్‌లో ప్రస్తావించకపోవడం అనుమానాస్పదమని అన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు రూ.2500 ఇవ్వాలన్న హామీ కూడా బడ్జెట్‌లో లేకపోవడం ప్రజలను నిరాశపరిచిందని విమర్శించారు.కల్లిబొల్లి మాటలతో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి తగిన సమయంలో తగిన బుద్ధి చెప్తామని పోలే అశోక్ హెచ్చరించారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాస్



**వెల్దండ, మార్చి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వెల్దండ మండల పరిధిలోని చెర్కూర్ గ్రామంలో పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా శనివారం బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఎం.డి. అలీలుద్దీన్ నివాసంలో గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాస్ ముస్లిం సోదరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రంజాన్ పర్వదినం శాంతి, సౌభ్రాతృత్వం, మానవత్వానికి ప్రతీక. ఉపవాసదీక్షల ద్వారా మనస్సును పవిత్రం చేసుకోవడం, పేదలకు సహాయం చేయడం ఈ పండుగ యొక్క ప్రధాన ఉద్దేశ్యం" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కేశమోని జంగయ్య, ఎం.డి. అంజద్ అలీ, కాటిక బాలకృష్ణ, మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ సందర్భంగా ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి





**నల్లగొండ ,మార్చి 21 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈద్గా వద్దకు చేరుకుని ముస్లింలకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ముస్లింల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. నిన్న ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో ముస్లింల సంక్షేమానికి రూ. 3,500 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ముస్లింలకు విద్య, ఉద్యోగ రంగాల్లో 4 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన విషయం గుర్తు చేశారు. ఆ నిర్ణయంతో ముస్లిం సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తోందని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, గ్రంథాలయ చైర్మన్ హఫీజ్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ఉప మేయర్ తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో దళిత సంక్షేమానికి భారీ కోతలు

-రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రతుల దగ్ధం
-పాలడుగు నాగార్జున
కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులులి



**నల్లగొండ ,మార్చి 21 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** దళితుల సంక్షేమానికి చేవెళ్ల ఎాజ డిక్లరేషన్ ద్వారా అభివృద్ధి పథం చూపిస్తామని చెప్పిన ప్రభుత్వం, ప్రస్తుతం ఆ హామీలను పూర్తిగా విస్మరించి దళితులను మోసం చేసిందని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున తీవ్రంగా విమర్శించారు. ఈ రోజు నల్గొండలోని సుభాష్ విగ్రహం వద్ద కెవిపిఎస్ మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత బడ్జెట్‌లో ఎస్సీ సంక్షేమానికి రూ.40,232 కోట్లు కేటాయించగా, ఈసారి కేవలం రూ.11,784 కోట్లు మాత్రమే కేటాయించడం తీవ్రమైన అన్యాయమన్నారు. ఇది సుమారు 70 శాతం కోతగా నిలిచిందని తెలిపారు. దళితుల అభివృద్ధి పేరుతో మాటలు మాత్రమే చెప్పి, ఆచరణలో మాత్రం ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 'దళిత బంధు' పేరుతో రూ.10 లక్షలు ఇస్తామని ప్రకటించి పూర్తిగా అమలు చేయలేకపోయిందని గుర్తుచేశారు. ప్రస్తుత ప్రభుత్వం 'అంబేద్కర్ ఓవర్సీస్' పథకం ద్వారా రూ.12 లక్షలు ఇస్తామని ప్రకటించినప్పటికీ, బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం దారుణమన్నారు. దళితుల ఓట్లతో అధికారంలోకి వచ్చి, ఇప్పుడు వారి సంక్షేమాన్ని పక్కన పెట్టడం బాధాకరమని, దళితుల అభివృద్ధి పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని స్పష్టమవుతోందన్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే బడ్జెట్‌ను సవరించి కనీసం రూ.50,000 కోట్లు ఎస్సీ సంక్షేమానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ పట్టణ కార్యదర్శి గాదె నరసింహ, మండల కార్యదర్శి బొల్లు రవీందర్ కుమార్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్ల మహేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కంపాటి శంకర్, ఎంబిఎన్ ట్రస్ట్ కన్వీనర్ పుచ్చకాయల నర్సిరెడ్డి, గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొండ వెంకన్న, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్, అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకానికి 40 శాతం నిధులు కేటాయింపు లేని బడ్జెట్

-వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య



**తిప్పర్తి, మార్చి21 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** పింఛన్ల పెంపు ,ఊసేలేని బడ్జెట్ ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లకు అదనపు నిధులు లేవు కొత్త రేషన్ కార్డు దారులకు నిధుల కేటాయింపు లేధని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య విమర్శించారు శనివారం రోజు తిప్పర్తి మండల కేంద్రంలో జరుగుతున్న ఉపది హామీ పనులను పరిశీలించనుంది ఈ సందర్భగంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఆర్భాటంగా ప్రవేశపెట్టిన 3, 24, 234 కోట్ల బడ్జెట్లో గ్రామీణ ఉపాధి పనులు అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వ వాటా 40 శాతం నిధుల కేటాయింపు , పింఛన్ల పెంపు గురించి ఒక్క మాట మాట్లాడకపోవడం గ్రామీణ వ్యవసాయ కార్మికులను నిలువునా మోసం చేయడమేనని అభిప్రాయపడ్డారు గతంలో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం కోసం , కొత్తగా ఇచ్చే ఇందిరమ్మ ఇండ్ల కోసం ఒక్క పైసా కూడా ఈ బడ్జెట్ లో చూపులేదు. ఈ బడ్జెట్ లో నైనా 6 గ్యారంటీల అమలు కోసం నిధులు కేటాయిస్తారేమో అనుకుంటే నిరాశే మిగిలిందని విమర్శించారు భూమిలేని వ్యవసాయ కార్మికులకు 12000 చొప్పున ఇస్తామని వాగ్దానం చేసి కేవలం 6000 కోట్లు కేటాయించి చేతులు దులుపుకున్నారు కౌలు రైతులకు ఇస్తామన్న రూ 15000, ప్రతి మహిళకు రూ 25000 తులం బంగారం గురించి మాట మాత్రం కూడా ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క మాట్లాడలేదు. రేషన్ కార్డులు 15 లక్షలు ఇచ్చామని పాత కార్డులలో 19 లక్షలకు పైగా పేర్లను యాడ్ చేశామని చెప్పిన ప్రభుత్వం గతంలో కేటాయించిన 3000 కోట్లను మాత్రమే బడ్జెట్లో చూపించారు కొత్తగా ఇచ్చిన రేషన్ కార్డులకు అదనపు నిధులను కేటాయించకపోవడం లబ్ధిదారులను మోసం చేయడమే నని భూ నిర్వాసితులను ఆదుకోవడం పునరావాస ప్యాకేజీ గురించి ప్రస్తావించక పోవడం ఆందోళన కలిగిస్తున్నది ఇది పూర్తిగా గ్రామీణ ప్రాంత పేదలను విమర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం తిప్పర్తి మండల అధ్యక్షులు మన్నె భిక్షం, ప్రదాన కార్యదర్శి గండమల్ల రాములు, మండల నాయకులు వాకిటి లింగయ్య, సంకోజు శరత్, గ్రామ అద్యక్షులు యేషబోయిన లక్ష్మి, కార్యదర్శి ఆవుల మౌనిక, నాయకులు:- పోలగోని రాములు, ఉయ్యాల లక్ష్మి, పెరిక కిరణ్మయి, కాసాని మంగమ్మ, మేడం రేణుక, రోట్టెల యెల్లమ్మ, యేసబోయిన మల్లేశ్వరి, జెక్కల సైదమ్మ తధితరులు పాల్గొన్నారు

# మండల కేంద్రంలో ఘనంగా రంజాన్ వేడుకలు

- ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన ఉపసర్పంచ్ నరేష్




ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎలిగేడు ఉప సర్పంచ్ ముంజం నరేష్



**ఎలిగేడు, మార్చి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఎలిగేడు మండల కేంద్రంలోని జామా మసీద్‌లో ముస్లింలు రంజాన్ పండుగను శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.ఇమామ్ ఖాసిం అహ్మద్ కుత్బా ప్రసంగాన్ని చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎలిగేడు గ్రామ ఉపసర్పంచ్ నరేష్ మాట్లాడుతూ, "దైవ ప్రార్థనలతో, ఉపవాసదీక్షలతో పవిత్ర రంజాన్ మాసం ముగింపు సందర్భంగా ఈద్-ఉల్-ఫితర్ పండుగను జరుపుకోవడం ఆనందకరం. ఈ పవిత్ర దినం అందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆరోగ్యం, ఆనందం నింపాలని ఆకాంక్షిస్తున్నాను. రంజాన్ పండుగ సామరస్యానికి, సహృద్భావానికి, సమానత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ మాజీ చైర్మన్ అడ్డగుంట తిరుపతి, ముస్లిం నాయకులు మాజీ కోఆప్షన్ సభ్యుడు చాంద్ పాషా, రహీం, హాఫీజుద్దీన్, రాజవెల్లి, రఫీ, షకీల్, యాసిన్, ముస్తఫా, రియాజ్, మైనుద్దీన్, సలీం, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్ది సంతోష కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

-గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కూతుళ్లను చదివిస్తాం



**కడ్తాల్, మార్చి 21 ( నీలగిరి ఎక్స్ ప్రేస్ )** కడ్తాల పట్టణానికి పట్టణానికి చెందిన సిద్ది గారి మల్లేష్ భార్య సంతోష శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా మృతురాలి కుటుంబ సభ్యులను ప్రమర్శించి ఓదార్చారు. అనంతరం గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ. 5, వేల ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా వారి కూతుర్లు లక్ష్మీ, జ్యోతి లను గంప లక్ష్మయ్య ట్రస్ట్ ద్వారా చదివిస్తానని హామీ ఇచ్చి భరోసా కల్పించారు. అదేవిధంగా కడ్తాల్ సర్పంచ్ బిక్షపతి రూ. 5000/- మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి రూ. 5000/- వార్డు మెంబర్ ముత్తు కృష్ణ 5000/- వేలు మంకీ మహేష్ రూ. 3000/- మాజీ ఎంపిటిసి లక్ష్మయ్య ఒక వెయ్యి, మంగలి నరసింహ ఒక వెయ్యి వీరితో కలిసి మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ రమేష్, సిద్ది గారి సురేష్, సిద్ది గారి వెంకటేష్, మంకీ శ్రీను, ఒగ్గు జంగయ్య, పి పెంటయ్య, రాఘవేందర్, రామకృష్ణ, వెంకటేష్, శ్రీను, కర్ణాకర్, పోతుగంటి సాయి, శివ తదితరులు పాల్గొన్నారు.

# సిర్సనగండ్ల సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధికి 2 కోట్లు కేటాయింపు







**చారగొండ, మార్చి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** చారగొండ మండలంలోని సిర్సనగండ్ల సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం 2 కోట్లు కేటాయించింది. రామదండు సంస్థ చేసిన నిరంతర కృషి ఫలితంగా ఈ కేటాయింపు సాధ్యమైంది.గత 16 సంవత్సరాలుగా "అపర భద్రాద్రి"గా పేరుగాంచిన ఈ ఆలయ అభివృద్ధి కోసం రామదండు అనే హిందూ ధర్మ సంఘం పోరాటం చేస్తూ, ర్యాలీలు, సేవా కార్యక్రమాలు, సామాజిక మాధ్యమాల్లో ప్రచారం నిర్వహించింది. ఆలయ ప్రాచుర్యం పెంపొందించడమే కాకుండా, మౌలిక వసతుల కోసం ప్రభుత్వాన్ని అభ్యర్థించింది.ఫలితంగా రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి స్పందించి 2 కోట్లు మంజూరు చేశారు. అదేవిధంగా పార్లమెంట్ సభ్యుడు మల్లు రవి 50 కోట్లు పెట్టి అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ ఆలయ అభివృద్ధి కోసం కేంద్ర ప్రసాద్ పథకానికి సిఫారసు చేశారు.రామదండు రాష్ట్ర శాఖా దండు శ్రీనివాస్ గౌడ్, సిర్సవాడ శ్రీనివాస్ ప్రజాప్రతి ఒక ప్రకటనలో మంత్రి గారికి, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎంపీ మల్లు రవిని 50 కోట్లు త్వరితగతిన మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. సిర్సనగండ్ల అభివృద్ధి కోసం రామదండు పోరాటాన్ని రాష్ట్రవ్యాప్తంగా రామభక్తులు ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు. అభివృద్ధి పనులకు నిధులు కేటాయించడం పట్ల పర్యావరణ పరిరక్షణ సమితి అధ్యక్షులు నరేష్ దండు హర్షం వ్యక్తం చేశారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మట్ట వెంకటయ్య గౌడ్



**వెల్దండ, మార్చి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వెల్దండ మండల కేంద్రంలోని ఈద్గా వద్ద శనివారం రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులను కలిసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రంజాన్ పర్వదినం శాంతి, సౌభ్రాతృత్వం, మానవత్వానికి ప్రతీక. ఉపవాసదీక్షల ద్వారా మనస్సును పవిత్రం చేసుకోవడం, పేదలకు సహాయం చేయడం ఈ పండుగ యొక్క ప్రధాన ఉద్దేశ్యం" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బస్నమోని శ్రీను ముదిరాజ్, గ్రామ వార్డు సభ్యులు దేవేందర్, శేఖర్, వెంకటేష్, జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షుడు గుద్దటి కిష్టాల్, కొయ్యల పుల్లయ్య, ముదిగొండ రమేష్, మారేపల్లి శ్రీను, మట్ట భారత్ గౌడ్, మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# ఈద్ ముబారక్

- భక్తిశ్రద్ధలతో ఈద్-ఉల్-ఫితర్
- ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లింలు
- మండల వ్యాప్తంగా రంజాన్ వేడుకలు





**ఆమనగల్లు, మార్చి 21 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** మత సామరస్యానికి ప్రతీక అయిన ఈద్-ఉల్-ఫితర్(రంజాన్) వేడుకలను ఆమనగల్లులో ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని జామా మసీద్, మహమ్మదీయ మసీద్, హమాదే హీలాల్ మసీద్ లలో ఉదయం ప్రార్ధనలు చేసిన అనంతరం ముస్లిం సోదరులు అంతా ఈద్గాకు చేరుకుని అల్లాహ్ కు ప్రత్యేక ప్రార్థనలు చేసి పితృదేవతలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఇమామ్ వహీద్ మాట్లాడుతూ.. చెడుపై మంచి సాధించిన విజయాలను గుర్తుచేసుకోవడం, చరిత్ర గతి మార్చిన వీరులను స్మరించుకోవడం పర్వదినాల్లో సర్వ సామాన్య అంశం అన్నా రు. వీటితో పాటు మనిషికి క్రమశిక్షణ నేర్పి, ధర్మాన్ని, దయాగుణాన్ని ప్రబోధించే పండుగలలో రంజాన్ ఒకటి అన్నారు. వేడుకల్లో ఆయా మసీద్ కమిటీల అధ్యక్షులు మాసూమ్, గౌస్, ఖాదర్ ఖాద్రి, కమిటీ సభ్యులు అబ్దుల్ రజాక్, జబ్బర్, నయుమ్, సయ్యద్ ఖలీల్, జహంగీర్, మహబూబ్, షరీఫ్, బాబా, అబ్బు, హనీఫ్, అప్సర్, గౌస్, అక్రమ్ తదితరులు ఉన్నారు.


# ముస్లింల సంక్షేమానికి కృషి

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**ఆమనగల్లు, మార్చి 21 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తానని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్పష్టం చేశారు. పట్టణ కేంద్రంలోని ఈద్గాలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం ముస్లింలను కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... హిందూ ముస్లింల ఐక్యతకు రంజాన్ చిహ్నంగా నిలుస్తోందన్నారు. భగవంతుడు ఒక్కడే అని విశ్వసిస్తూ దైవ ప్రార్థన, ఉపవాసాలు, దానధర్మాలు, మక్కా యాత్ర, పంచసూత్రలపై ఆధారపడి ఉండటమే రంజాన్ మాసం ప్రత్యేకత అని తెలిపారు. కార్యక్రమంలో ఎస్.హెచ్.ఓ వెంకటేశ్వర్లు, మున్సిపల్ ఛైర్మన్ పత్యనాయక్, మార్కెట్ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, మండల అధ్యక్షుడు తెల్గమల్ల జగన్, పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, మార్కెట్ కమిటీ మాజీ వైస్ ఛైర్మన్ గుర్రం కేశవులు, వస్పుల శ్రీకాంత్, గాజుల శ్రీను, మైనారిటీ నాయకులు అబ్దుల్ ఖాదర్, అబ్దుల్ అలీమ్, మెకానిక్ బాబా, ఎండి ఫరీద్, నాజర్, అబ్దుల్ రహీం, రఫీ, అబ్దుల్ కరీం తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ తో పేదల జీవితాల్లో వెలుగులు



**ఆమనగల్లు, మార్చి 21 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** కాంగ్రెస్ పాలనతో పేదల జీవితాల్లో వెలుగులు నిండుతున్నాయని ఎమ్మెల్యే కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆమనగల్లు మండలం మేడిగడ్డ గ్రామ పంచాయతీ పరిధిలోని గుడితండా వాసులు కవిత రవీందర్ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ గృహా గృహప్రవేశానికి శనివారం ఆయన హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేసిందన్నారు. నియోజకవర్గానికి సంక్షేమ పథకాలు తీసుకువచ్చి ప్రతిఒక్కరికీ అందించడమే లక్ష్యంగా ముందుకెళు_న్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం, గృహలక్ష్మి పథకం ద్వారా గృహాలు అందిస్తామని మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేసిందన్నారు. వారి మోసాలను గుర్తించిన ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించడంతో అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేసి గృహప్రవేశాలు చేస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో మేడిగడ్డ తాండ సర్పంచ్ రాజేశ్వరి మల్లేష్, ఉపసర్పంచ్ విజయ్ రాథోడ్, మాజీ సర్పంచ్ అంబర్ సింగ్ మరియు వార్డు మెంబర్లు సీతారాం, ప్రేమలత, మల్లేష్, తావుర్య నాయకులు దేవా, శ్రీను, హరియా తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన సత్తు వెంకటరమణారెడ్డి



**రంగారెడ్డి జిల్లా, మార్చి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పవిత్ర రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పర్వదినం సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి ముస్లిం సోదరసోదరీమణులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "నెలరోజుల కఠోర ఉపవాసదీక్షలు, ప్రార్థనలతో ఆధ్యాత్మికతను పెంపొందించే ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షిస్తున్నాను. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే రంజాన్ పండుగను ఆనందదాయకంగా జరుపుకోవాలి" అని సూచించారు.

# కవి విజయప్రసాద్‌కు ఘన సన్మానం



**కరీంనగర్, మార్చి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా కరీంనగర్‌కు చెందిన కవి నలుమాచు విజయప్రసాద్‌ను భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు అక్కినపల్లి నాగరాజు శాలువాతో సన్మానించి మాట్లాడుతూ, "కవితల ద్వారా మానసిక ఉల్లాసం కలుగుతుంది. సమాజంలో ప్రజలు చైతన్యవంతులుగా తయారవుతారు" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు తాటిపల్లి సతీష-బాబు తదితరులు పాల్గొన్నారు.

# సునీల్ గౌడ్‌కు ఘన సన్మానం




**ఎలిగేడు, మార్చి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ స్టేట్ బార్ కౌన్సిల్ సభ్యునిగా మూడవసారి విజయం సాధించిన సునీల్ గౌడ్‌ను శనివారం హైకోర్టు న్యాయవాది బుర్ర వీరస్వామి గౌడ్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## హుస్సేన్ నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్



**మహబూబాబాద్, మార్చి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జాతీయ ఎస్.టి కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్ నాయక్ తండ్రి స్వర్గీయ జాటోతు లచ్చు నాయక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.ఈ సందర్భంగా మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ఆయన కుటుంబాన్ని పరామర్శించి, స్వర్గీయ లచ్చు నాయక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, వారి దుఃఖంలో తాను భాగస్వామినని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ, సేవా భావాలకు ప్రతీక రంజాన్

**- సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**



**ఆమనగల్లు, మార్చి 21 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రంజాన్ మాసం క్రమశిక్షణకు, తోటివారిపై ప్రేమ, సేవా భావానికి నిదర్శనమని టాస్క్ సిఓఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు. శాంతి సమానత్వాలకు ప్రతీక రంజాన్ అని కొనియాడారు. శనివారం రంజాన్ పండుగ పురస్కరించుకొని విద్యానగర్ కాలనీ అధ్యక్షులు, లయన్స్ క్లబ్ పిఆర్ఓ యంఎ పాషా నివాసంలో విందులో హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రమంలో పాషా తల్లిదండ్రులు మహ్మద్ అబ్దుల్ ఖయ్యుమ్ హబీబ్ ఉనిసా బేగం, భార్య షాహిన్ సుల్తానా బేగం జ్ఞాపకార్థం పారిశుధ్య కార్మికులకు, వృద్ధులకు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తో కలిసి చీరలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉపవాసమంటే కేవలం ఆహార పానీయాలు మానుకోవడం మాత్రమే కాదని, అది మనిషిలో అద్భుతమైన క్రమశిక్షణను, తెల్లవారుజామున నిద్రలేవడం వంటి మంచి అలవాట్లను పెంపొందిస్తుందని తెలిపారు. రోజంతా ఆకలితో ఉండడం ద్వారా, పేదవారి ఆకలి బాధను స్వయంగా అనుభవించి, వారిపై కారుణ్యం చూపాలనే గొప్ప సందేశాన్ని ఇస్లాం ఇస్తుందని కొనియాడారు. కార్యక్రమంలో రవుఫ్, అలీమ్, ఆదిల్, రఫీ, కలీమ్, అజీమ్, నాజర్, హాఫిజ్, కాలనీ సెక్రటరీ జంగయ్య ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు పాల్గొన్నారు.

# ప్రకాష్ ఎలక్ట్రికల్స్‌ను సందర్శించిన సిఆర్ఐ వైర్స్ జనరల్ మేనేజర్



**మానుకోట, మార్చి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సిఆర్ఐ వైర్స్‌ను మరింత విస్తృతం చేసేందుకు, ఎలక్ట్రీషియన్లకు నూతనంగా మార్కెట్లోకి వస్తున్న వైర్ల గురించి వివరించేందుకు సిఆర్ఐ వైర్స్ జనరల్ మేనేజర్ ఆర్. విజయానంద్ శనివారం మానుకోట జిల్లా కేంద్రంలోని ప్రకాష్ ఎలక్ట్రికల్స్‌ను సందర్శించారు. షాపు యజమాని నాళ్ల వీరన్న ఆధ్వర్యంలో పట్టణంలోని ఎలక్ట్రీషియన్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ, "అత్యంత నాణ్యత, మన్నికతో కూడిన వైర్లు సిఆర్ఐ మాత్రమే అందిస్తుంది. మారుతున్న కాలమాన పరిస్థితులకు అనుగుణంగా అధునాతనంగా కొత్త రకాల వైర్లు మార్కెట్లోకి వస్తున్నాయి. ఎలక్ట్రీషియన్లు విధి నిర్వహణలో మెలకువలు పాటిస్తూ జాగ్రత్తగా ఉండాలి" అని సూచించారు. గత 40 సంవత్సరాలుగా సిఆర్ఐ వైర్లు అందిస్తూ కంపెనీ అభివృద్ధికి పాటుపడుతున్న నాళ్ల వీరన్నను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. మొక్కవోని దీక్షతో, నిత్య ఉత్సాహంతో కంపెనీ ఆర్థికాభివృద్ధికి సేవలందిస్తున్న ఆయనను సిఆర్ఐ తరఫున ఘనంగా సన్మానించారు. అనంతరం నాళ్ల వీరన్న, జనరల్ మేనేజర్ విజయానంద్‌ను దుశ్శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్ఐ వైర్స్ సిబ్బంది, ప్రకాష్ ఎలక్ట్రికల్స్ సిబ్బంది, పట్టణంలోని ఎలక్ట్రీషియన్లు పాల్గొన్నారు.

# తెలకపల్లి గ్రామంలో యువకుడు ఆత్మహత్య



**తెలకపల్లి, మార్చి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలకపల్లి గ్రామానికి చెందిన సామ శివ (22) అనే యువకుడు శనివారం మధ్యాహ్నం ఇంట్లో ఉరి వేసుకొని మృతి చెందాడు. హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రిలో డీఎంఎల్టీ చదువుతున్న ఆయన గత కొన్ని నెలలుగా మానసిక ఆందోళనలో ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటనపై తల్లి సామ రామచంద్రమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై బి. నరేష్ తెలిపారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్





**ఆమనగల్లు, మార్చి 21 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ పండుగ అని రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మెన్ గోలీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్ అన్నారు. శనివారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆమనగల్లు పట్టణ కేంద్రానికి చెందిన మైనారిటీ నాయకులు సయ్యద్ ఖలీల్ నివాసంలో విందులో హాజరై రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రంజాన్ పండుగ పవిత్రతకు, త్యాగానికి చిహ్నమన్నారు. సేవా దృక్పథం, భక్తి ప్రపత్తులు, సోదర భావాలు, మత సామరస్యాన్ని చాటి చెప్పే ఈ పండుగను ముస్లింలందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్, కౌన్సిలర్లు పాపిశెట్టి రాము, ఎంగలి భాగ్యమ్మ రఘు, ఎనుమల్ల రమేష్, నాగిళ్ళ జగన్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అర్జున్ రావు, మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి, కంబాలపల్లి పరమేష్, మాజీ డైరెక్టర్ సురమళ్ళ సుభాష్, మాజీ కౌన్సిలర్ రాధమ్మ వెంకటయ్య, కోట శ్రీను, సైదులు గౌడ్, సతీష్, కిరణ్, గోపి, చక్రి, పరమేశ్, పంతు, గజ్జె కుమార్ గౌడ్, దుద్దు కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి వివేక్ వెంకటస్వామి



**క్యాతన్‌పల్లి, మార్చి 21(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంజాన్ పండుగ సందర్భంగా క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని ముస్లిం సోదరుల నివాసాలకు వెళ్లి వారికి మరియు వారి కుటుంబ సభ్యులకు రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగ శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ పవిత్ర పండుగ అందరి జీవితాల్లో ఆనందం, ఐశ్వర్యం నింపాలని, సమాజంలో ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రంజాన్ మాసం మానవాళికి నిదర్శనం

**- సర్ధార్ రవీందర్ సింగ్.**

**కరీంనగర్, మార్చి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సత్యనిష్ట, ధర్మాచరణ, దానధర్మాలు, ఉపవాస దీక్షలతో పవిత్రంగా రంజాన్ మాసం ముగిసి ఈద్--ఉల్--ఫితర్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్న ముస్లిం సోదర, సోదరీమణులకు అల్లా ఆశీర్వాదం ప్రతి కుటుంబానికి కలగాలని రాష్ట్ర ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు కరీంనగర్ మాజీ మేయర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్, రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, 58వ డివిజన్ కార్పొరేటర్ సర్ధార్ రవీందర్ సింగ్.





# కొండగట్టు అంజనేయస్వామిని దర్శించుకున్న మంత్రి బండి సంజయ్



**కరీంనగర్, మార్చి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శనివారం మధ్యాహ్నం కొండగట్టు అంజనేయస్వామి ఆలయాన్ని దర్శించారు. కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్‌తో పాటు పలువురు కార్పొరేటర్లు ఆయనతో కలిసి ఆలయానికి వచ్చారు. కేంద్ర మంత్రి రాకను పురస్కరించుకుని ఆలయ అధికారులు మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం బండి సంజయ్ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి, శ్రీ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు ఆయనకు శాలువా కప్పి ఆశీర్వచనం అందించారు.

# 2026-27 బడ్జెట్ సంక్షేమానికి పెద్దపీట

**వెలిచాల రాజేందర్ రావు**



**కరీంనగర్, మార్చి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రతి కుటుంబానికి భరోసా, సంక్షేమానికి పెద్దపీట వేసిన బడ్జెట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ప్రవేశపెట్టారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు అన్నారు. ఆరోగ్యం, విద్య, సంక్షేమ రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వడం శుభసూచకమని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకు నిధులు కేటాయించడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని అన్నారు. వ్యవసాయానికి 23,179 కోట్లు, విద్యారంగానికి దాదాపు 26 వేల కోట్లు, సాగునీటి రంగానికి 22,615 కోట్లు, పంచాయతీరాజ్ శాఖకు 33 వేల కోట్లు, మెట్రో రైల్ కారిడార్ల విస్తరణకు 24 వేల కోట్లు కేటాయించడం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేయడం దేశ చరిత్రలోనే తొలిసారి ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రూపుదిద్దుకున్న బడ్జెట్ అని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజల ఆరోగ్యం, జీవిత బీమాకు పెద్దపీట వేసిన సర్కారు ఆరోగ్యశాఖకు 13,679 కోట్లు కేటాయించి కోటి 15 లక్షల కుటుంబాలకు బీమా భరోసా కల్పిస్తూ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రవేశపెట్టడం చారిత్రాత్మకమని అన్నారు. ఇలాంటి మహత్తరమైన పథకం ఏ రాష్ట్రంలోనూ లేనిదని పేర్కొన్నారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రకటించడం విద్యారంగం పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. రాష్ట్ర ప్రజల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడ్జెట్‌ను రూపొందించి నూతన ఒరవడితో ముందుకు వెళ్లడం శుభపరిణామమని వెలిచాల రాజేందర్ రావు అన్నారు.

# తెలంగాణ బడ్జెట్ రాష్ట్ర ప్రగతికి దిక్సూచి



**హుజురాబాద్, మార్చి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పదేళ్ల విధ్వంసం తర్వాత వికాసం వైపు దారితీసేలా, అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా రాష్ట్ర బడ్జెట్ రూపుదిద్దుకుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ అన్నారు. హుజురాబాద్‌లో ఆయన కార్యాలయం నుండి విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ ఉపాధి, మౌలిక సదుపాయాలు, ఆరు గ్యారంటీల అమలు, కొత్తగా ప్రతి కుటుంబానికి జీవిత బీమా అందించడం వంటి అంశాలు పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రజా పాలనలో ప్రతి ఒక్కరికి సుపరిపాలన అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, దానికి అనుగుణంగా బడ్జెట్ రూపొందించబడిందని హర్షం వ్యక్తం చేశారు. రైతు భరోసా నిధులను ఈ నెల 22న ఆదివారం నుండి విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ప్రగతికి ఈ బడ్జెట్ దిక్సూచిగా నిలుస్తుందని వొడితల ప్రణవ్ అన్నారు.

# సమాజంలో కొరవడుతున్న సున్నితత్వం !

### చీఫ్ జస్టిస్ ఆందోళన



**న్యూఢిల్లీ మార్చి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సమాజంలో కొరవడుతున్న సున్నితత్వం పట్ల చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేశారు. తమ రోజువారీ పనులతో బిజీ బిజీగా గడిపే వ్యక్తులు కూడా ఎక్కడైనా రోడ్డు ప్రమాదాలు జరిగితే చాలు వెంటనే కారు దిగి పరుగులు పెడతారని, ఇంతా చేసి మృత్యుముఖంలో వుండే బాధితులకు సాయం చేయడానికి కాదని, తమ సోషల్ మీడియాలో పోస్టు చేసేందుకు వీడియోలు తీసుకోవడానికని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనుమానితులుగా పేర్కొంటున్న వారి ముఖాలు, పేర్లు, ఇతర వివరాలను పోలీసులు సోషల్ మీడియా హ్యాండిల్‌లో పెట్టడానికి సంబంధించిన రిట్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా చీఫ్ జస్టిస్ ఈ వ్యాఖ్యలు చేశారు. నిందితులను ఫోటోలు తీసుకోవడానికి, వారి చేతులకు సంకెళ్ళు వేసి బహిరంగంగా చూపించడానికి అనుమతించడం ద్వారా పోలీసులు మీడియాతో సహకరిస్తున్న తీరును పిటిషన్‌దారు కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. రాజ్యాంగంలో 21వ అధికరణ ప్రకారం, నిందితుడు గౌరవంతో జీవించే ప్రాథమిక హక్కును తీవ్రంగా ఉల్లంఘించడం కిందకు వస్తుందని పిటిషనర్ హేమేంద్ర పటేల్ తరపున న్యాయవాది గోపాల్ శంకరనారాయణన్ తెలిపారు. దీనివల్ల నిందితులపై ప్రజల్లో ఆగ్రహం పెరుగుతుందన్నారు. పైగా క్రిమినల్ జస్టిస్ వ్యవస్థకు విఘాతం కలుగుతుందన్నారు. దానిపై జస్టిస్ జోమాల్యా బాగ్చి స్పందిస్తూ, పోలీసులు తటస్థ వైఖరితో నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు. అటు నిందితులు, ఇటు బాధితులు ఎవరి పక్షాన నిలబడరాదన్నారు. పైగా మీడియాలో ఇలాంటివి షేర్ చేయడం వల్ల స్వేచ్ఛగా, సక్రమంగా, పారదర్శకంగా విచారణ జరిగే హక్కు దెబ్బతింటుందన్నారు. ప్రజాభిప్రాయాన్ని బట్టి కాదని న్యాయస్థానాలు దోషి ఎవరో నిర్ధారిస్తాయని చెప్పారు. అయినా నిబంధనల ద్వారా పోలీసులను నియంత్రించగలం కానీ, సోషల్ మీడియా, ప్రజలు సంగతేంటి? వారిని నియంత్రించగలమా? అని త్రిసభ్య ధర్మాసనం ప్రశ్నించింది. ప్రస్తుతానికి పిటిషన్‌ను ఉపసంహరించుకోవాలని పిటిషన్‌దారుడిని కోర్టు కోరింది. పోలీసు బ్రీఫింగ్‌లపై కొత్త నిబంధనవాళికి అనుగుణంగా రాష్ట్రాలు వ్యవహరిస్తున్న తీరును పరిశీలించిన తర్వాత ఏప్రిల్ నాటికి సమగ్రంగా పిటిషన్ దాఖలు చేయాలని కోరింది.

## బీసీలకు జరుగుతున్న అన్యాయలపై చలో ఢిల్లీకి పిలుపు



**హుస్నాబాద్, మార్చి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై ఈ నెల 23వ తేదీన రాష్ట్రంలోని బీసీ సంఘాలు పెద్ద ఎత్తున చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించనున్నాయి. దేశంలో ఎస్సీ, ఎస్టీ, ఓసీల జనాభా లెక్కలు తేలుస్తామని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, బీసీల జనాభా లెక్కలపై ఎలాంటి ప్రస్తావన లేకపోవడం దారుణమని బీసీ సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. గత 50 సంవత్సరాలుగా బీసీలకు జనాభా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని, ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ, ఇప్పటికీ న్యాయం జరగలేదని వారు పేర్కొన్నారు. మండల్ కమిషన్ ఇచ్చిన 27 శాతం రిజర్వేషన్లను అప్పట్లో బీజేపీ వ్యతిరేకించిందని, అద్వానీ ఆధ్వర్యంలో కమండల్ యాత్ర చేపట్టి బీసీల హక్కులను అడ్డుకున్నారని విమర్శించారు. ఇప్పుడు మళ్లీ బీసీలను నిర్లక్ష్యం చేస్తూ, వారి ఇండ్ల లెక్కలు కూడా తీసుకోకపోవడం మట్టి కొట్టే చర్య అని అన్నారు. ఈ అన్యాయాలపై పెద్ద ఎత్తున చలో ఢిల్లీ కార్యక్రమానికి తరలిరావాలని బీసీ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్, రాష్ట్ర నాయకులు బుర్ర శ్రీనివాస్, రజక సంఘం నాయకులు, మాజీ కౌన్సిలర్ పున్న రాజమౌళి, మాజీ ఉప సర్పంచ్ శ్యాముందర్, టీఆర్ఎస్ నాయకులు బుర్ర వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బ్రిటన్‌కు ఇరాన్ స్ట్రాంగ్ వార్నింగ్

### అమెరికాకు ఆ అవకాశం ఇస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయ్..



**న్యూఢిల్లీ మార్చి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పశ్చిమాసియాలో యుద్ధం భీకరంగా సాగుతోంది. అమెరికా–ఇజ్రాయెల్ దేశాలు మిస్సైల్‌లు, డ్రోన్‌లతో ఇరాన్ పై విరుచుకుపడుతున్నాయి. ఇరాన్ తనచుట్టూ ఉన్న దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపైన, ఇజ్రాయెల్‌పైన భీకర దాడులు చేస్తున్నది. ఈ ఉద్రిక్తతల నడుమ ఇరాన్, బ్రిటన్ కు తీవ్రమైన హెచ్చరికలు చేసింది. తమపై దాడుల కోసం అమెరికా దళాలకు బ్రిటన్ తన సైనిక స్థావరాలను ఉపయోగించుకునే అవకాశం ఇస్తుందనే వార్తల నేపథ్యంలో ఇరాన్ తీవ్రంగా స్పందించింది. ఈ వివాదంలో బ్రిటన్ జోక్యం శ్రు తి మించితే ప్రతిస్పందన తీవ్రంగా ఉంటుందని ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాఘ్చి హెచ్చరించారు. ఈ మేరకు అరాఘ్చి తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ఒక పోస్ట్ పెట్టారు. ఇరాన్‌పై అమెరికా–ఇజ్రాయెల్ చేస్తున్న ఈ యుద్ధంలో భాగం కావాలని బ్రిటన్ ప్రజల్లో అధిక శాతం మంది కోరుకోవడం లేదు. కానీ వారి ప్రధాని స్టార్మర్ మాత్రం సొంత ప్రజల అభిప్రాయాన్ని విస్మరించి, ఇరాన్‌పై దాడికి యూకే స్థావరాలను వినియోగించుకునే అవకాశం ఇస్తున్నారు. తద్వారా ఆయన బ్రిటిష్ ప్రజల ప్రాణాలను ప్రమాదంలోకి నెడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆత్మరక్షణ హక్కును వినియోగించుకోవడానికి ఇరాన్ వెనుకాడదు' అని అరాఘ్చి తన పోస్టులో వార్నింగ్ ఇచ్చారు. ఈ వివాదం తమది కాకపోయినా బ్రిటన్ అనవసరంగా తలదూరుస్తోందని పరోక్షంగా మండిపడ్డారు. ఈ అంశంపై ఇరాన్ అధికారికంగా కూడా తన ఆందోళనను బ్రిటన్‌కు తెలియజేసింది. ఇరాన్ విదేశాంగ మంత్రి అరాఘ్చి.. బ్రిటన్ హోంమంత్రి యెవెట్ కూపర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. అమెరికాకు సైనిక స్థావరాలను అందుబాటులో ఉంచడాన్ని తమపై జరుగుతున్న దురాక్రమణలో పాలుపంచుకోవడంగానే పరిగణిస్తామని ఆయన స్పష్టంచేశారు. అయితే ఇరాన్ హెచ్చరికలకు బ్రిటన్ కూడా గట్టిగానే బదులిచ్చింది. అరాఘ్చితో జరిగిన ఫోన్ సంభాషణలోనే హోంమంత్రి యెవెట్ కూపర్ తమ వైఖరిని స్పష్టంచేశారు. బ్రిటన్ స్థావరాలు, భూభాగం, లేదా ఇతర ప్రయోజనాలను లక్ష్యంగా చేసుకోవద్దని కూపర్ హితవు చెప్పారు. అలాంటి ప్రయత్నాలు చేస్తే ఉద్రిక్తతలు మరింత పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కాగా ఈ పరస్పర హెచ్చరికలతో ఇరాన్, బ్రిటన్ మధ్య దౌత్యపరమైన వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది.

## ఘనంగా ఈద్ ముబారక్ వేడుకలు



**అమరాబాద్, మార్చి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పవిత్ర రంజాన్ మాసం ముగిసిన సందర్భంగా అచ్చంపేట పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఈద్--ఉల్--ఫితర్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో టీపీసీసీ ఉపాధ్యక్షులు, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొని ముస్లిం సోదరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రార్థనల అనంతరం ఆయన ముస్లిం సోదరులను కలిసి ఈద్ ముబారక్ చెబుతూ ఆలింగనం చేసుకున్నారు. రంజాన్ పండుగ క్రమశిక్షణ, దాతృత్వం, సోదరభావానికి ప్రతీక అని పేర్కొంటూ, నెల రోజుల ఉపవాస దీక్షల అనంతరం ఈ పండుగ ప్రతి కుటుంబంలో శాంతి, సుఖసంతోషాలను నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ చైర్మన్ మహమ్మద్ రఫీ, కో ఆప్షన్ సభ్యులు ఖాదర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, మున్సిపాలిటీ చైర్మన్ గార్లపాటి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత మల్లేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతల రాజగోపాల్, రాష్ట్ర గిరిజన నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, కటకం రఘు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మున్సిపల్ ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ఐదు రోజుల్లో ఆరు బ్యాంకులు దోచిన దొంగ..

### దోపిడీ అయిన నగదు రూ.56 వేలే..!



**న్యూఢిల్లీ మార్చి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: అగ్రరాజ్యం అమెరికా లోని న్యూయార్క్ నగరం లో విచిత్ర దోపిడీలు జరిగాయి. ఒకే వ్యక్తి ఐదు రోజుల్లో ఒకే బ్యాంకుకి చెందిన ఆరు బ్రాంచిలలో దోపిడీలకు పాల్పడ్డాడు. అయితే ఆ ఆరు దొంగతనాలలో అతడు దోచిన నగదు కేవలం రూ.56 వేలు మాత్రమే కావడం గమనార్హం. ఈ దోపిడీలకు పాల్పడిన నిందితుడిని 33 ఏళ్ల గుస్తావో డిజీసస్ టోర్రెస్ గా పోలీసులు గుర్తించారు. వివరాల్లోకి వెళ్తే.. న్యూయార్క్‌లోని ఛేజ్ బ్యాంకుకు చెందిన ఆరు బ్రాంచిలలో టోర్రెస్ ఇటీవల దోపిడీ చేసేందుకు వెళ్లాడు. భిన్నమైన స్టైల్‌లో అతడు దోపిడీ చేస్తాడు. నేరుగా క్యాషియర్ దగ్గరికి వెళ్లి డబ్బులు అడుగుతాడు. 'డబ్బులు ఇవ్వకపోతే బ్యాంకులోని కస్టమర్‌లను గాయపరుస్తా' అని రాసి ఉన్న స్లిప్‌ను క్యాషియర్‌కి ఇస్తాడు. దాంతో భయపడిన క్యాషియర్ అతడికి కొంత డబ్బు ముట్టజెబుతాడు. ఇచ్చినంత తీసుకుని వెళ్లిపోతాడు. కొన్ని చోట్ల ఇవ్వకపోయినా వెళ్లిపోయాడు. ఇలా నగరంలోని ఛేజ్ బ్యాంకుకు చెందిన ఆరు బ్రాంచిలకు వెళ్లి డబ్బులు డిమాండ్ చేశాడు. కొన్ని బ్రాంచిలలో మొత్తమే డబ్బులు ఇవ్వలేదు. హార్లెమ్‌లోని బ్యాంకులో కేవలం 20 డాలర్లతోనే టోర్రెస్ వెనుదిరగాల్సి వచ్చింది. అలా మొత్తం ఆరు బ్రాంచిలలో కలిపి అతడు దోచుకున్న మొత్తం నగదు విలువ 605 డాలర్లు మాత్రమే. దీని విలువ భారత కరెన్సీలో కేవలం రూ.56 వేలు మాత్రమే కావడం గమనార్హం. అయితే బ్యాంకు సిబ్బంది ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సీసీటీవీ దృశ్యాల ఆధారంగా నిందితుడిని గుర్తించిన పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. టోర్రెస్‌కు గతంలో నేర చరిత్ర ఉన్నట్లు పోలీసులు తెలుసుకున్నారు. 2021 జూన్‌లో బెల్లెవిల్లేలోని ఛేజ్ బ్యాంకులో చోరీకి పాల్పడింది కూడా టోర్రెసేనని అనుమానిస్తున్నారు. నాటి దోపిడీలో కూడా ఇలాగే క్యాషియర్‌కు స్లిప్ ఇచ్చి, డబ్బులు డిమాండ్ చేసినట్లు వెల్లడించారు. ఇక గత ఏడాది మాన్‌హటన్‌లోని ఓ బ్యాంకులో జరిగిన చోరీ కేసులో కూడా టోర్రెస్‌ను అరెస్ట్ చేశారు. ఆ ఘటనలో అతడు దోచుకున్న మొత్తం నగదు విలువ కూడా కేవలం 600 డాలర్లే కావడం గమనార్హం.

## మాదిగలపై కాంగ్రెస్ పార్టీలో వివక్ష

### - ఎమ్మార్పీఎస్ ఆగ్రహం



**ఉప్పునూతల, మార్చి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నాగర్‌కర్నూల్ డీసీసీ జిల్లా కమిటీపై కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయాన్ని ఎమ్మార్పీఎస్ తీవ్రంగా విమర్శించింది. ఉప్పునూతల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎడెల్లి ఆంజనేయులు మాట్లాడుతూ, 32 మంది సభ్యులతో కూడిన కమిటీలో మాదిగలకు కేవలం ఒకరికి మాత్రమే అవకాశం ఇవ్వడం అవమానకరమని మండిపడ్డారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో 15 లక్షల మంది మాదిగలు ఉన్నప్పటికీ, నాయకత్వ పదవుల విషయంలో వారిని పక్కన పెట్టడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, మాదిగలను కేవలం కూలీలు, డప్పుగాళ్లుగా మాత్రమే చూడడం తగదని విమర్శించారు. మాదిగలకు కూడా నాయకత్వం వహించే అర్హత ఉందని, వారి కృషితో గెలిచిన నాయకులు ఇప్పుడు వారికి అవకాశాలు ఇవ్వడంలో వెనుకడుగు వేయడం అన్యాయమని పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో ఎంపీ, ఎమ్మెల్యేలు ఉద్దేశపూర్వకంగా మాదిగ నాయకత్వాన్ని అణచివేస్తున్నారని ఆరోపిస్తూ, అగ్రవర్ణాల ఆధిపత్యంలో పార్టీ నడుస్తోందని, సామాజిక న్యాయం క్షీణిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కమిటీని రద్దు చేసి, జనాభా ప్రాతిపదికన మాదిగలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ తన వైఖరిని మార్చుకోకపోతే అచ్చంపేట నుంచి నిరసనలు రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తాయని హెచ్చరించారు. మాదిగల ఆత్మగౌరవంతో ఆటలాడవద్దని, తమ హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో భాను మల్లేష్, అంజి, మదు, విఘ్నేష్ పాల్గొన్నారు.

# ఇరాన్ చమురుపై ఆంక్షలు ఎత్తివేసిన అమెరికా..



**న్యూఢిల్లీ మార్చి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అంతర్జాతీయ మార్కెట్లో చమురు కొరతను అధిగమించేందుకు అమెరికా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇరాన్‌పై విధిస్తున్న ఆంక్షలను తాత్కాలికంగా సడలిస్తూ అగ్రరాజ్యం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఆంక్షల సడలింపు మార్చి 20 నుంచి ఏప్రిల్ 19 వరకు, మొత్తం 30 రోజుల పాటు అమలులో ఉంటుంది. గత రెండు వారాల వ్యవధిలోనే అమెరికా ఇలా ఆంక్షలను సడలించడం ఇది మూడోసారి కావడం గమనార్హం. ప్రస్తుతం ఉన్న అంతర్జాతీయ పరిస్థితులు, ఇంధన ధరల పెరుగుదల నేపథ్యంలో మార్కెట్‌ను స్థిరీకరించేందుకే అమెరికా ఈ తరహా నిర్ణయాలు తీసుకుంటోంది. ఈ నెల రోజుల సడలింపు వల్ల ఇరాన్ నుంచి చమురు ఎగుమతులు పెరిగి, ప్రపంచ దేశాలకు కొంత ఉపశమనం లభించే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.